

నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం

గురువారం
27-2-2025
పేజీలు 14




## హర హర..
# మహాదేవా..

### శివనామస్మరణతో మారుమ్రోగిన శివాలయాలు..
### ఘనంగా మహాశివరాత్రి వేడుకలు
### భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు

(మేజర్ న్యూస్ -ఉత్తరాంధ్ర)

మహాశివరాత్రి వేడుకలు ఉత్తరాంధ్ర జిల్లాల్లో అత్యంత ఘనంగా జరిగాయి. బుధవారం తెల్లవారుజాము నుండి భక్తులు పెద్ద సంఖ్యలో శివాలయాలకు తరలివచ్చి మహాశివుడి దర్శనం చేసుకొని మొక్కులు చెల్లిస్తున్నారు. ఆలయాల్లో స్వామి వారికి అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. శివనామస్మరణతో శివాలయాలు మారుమ్రోగుతున్నాయి. ఆలయాల వద్ద ఇలాంటి ఇబ్బందులు భక్తులు ఎదుర్కోకుండా పెద్ద ఎత్తున ఆలయ కమిటీలు ఏర్పాట్లు చేశాయి.





వివరాలు లోపల పేజీలో...

## ఎంఎల్‌సి ఎన్నికకు
# సర్వం సిద్ధం

- జిల్లాలో ఓటర్ల సంఖ్య 5223
- 29 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు
- ఉదయం 8 గంటలు నుంచి 4 వరకు పోలింగ్
- తరలివెళ్లిన పోలింగ్ సిబ్బంది



**విజయనగరం బ్యూరో, ఫిబ్రవరి 26 , మేజర్ న్యూస్ :**

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసనమండలి స్థానానికి ఎన్నిక నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశాలకు అనుగుణంగా రెవెన్యూ అధికారులు ఎన్నికకు అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేశారు. జిల్లాలో మొత్తం 5,223 మంది ఉపాధ్యాయులు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో 3,270 మంది పురుషులు కాగా, 1953 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. జిల్లాలో మొత్తం 29 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. విజయనగరంలో ఓటర్ల సంఖ్య 2166 ఉండటంతో, వీరికోసం మహారాజా ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో మూడు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మిగిలిన అన్నిమండల కేంద్రాల్లో కూడా ఒక్కో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్దా ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాలవద్ద సిసి కెమేరాల ద్వారా వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తారు. దీంతోపాటు పోలింగ్ ప్రక్రియను వీడియో రికార్డింగ్ చేస్తారు. గురువారం ఉదయం 8 గంటలు నుంచి సాయంత్రం 4 గంటలు వరకు పోలింగ్ జరుగుతుంది. ఓటర్లు ప్రభుత్వం నిర్ధేశించిన 11 గుర్తింపు కార్డుల్లో ఏదో ఒక గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకువెళ్లాల్సి ఉంటుంది.

పోలింగ్ ప్రక్రియను పూర్తి చేయడానికి సుమారు 175 మంది పోలింగ్ సిబ్బందిని వినియోగిస్తున్నారు. ఒక్కో పోలింగ్ కేంద్రానికి ఒక పిఓ (ప్రిసైడింగ్ ఆఫీసర్), ఏపిఓ, ఇద్దరు అదనపు పోలింగ్ అధికారులు, ఒక సూక్ష్మ

..మిగతా 2లో



### మహాశివరాత్రి ఉత్సవాల్లో మంత్రి సంధ్యారాణి కుటుంబం
### పారమ్మతల్లి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు



2 లో

### భక్తజన సంద్రం.. 'రామతీర్థం'

-శివరాత్రి జాతరకు పోటెత్తిన భక్తులు
-ఉమాసదాశివస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



2 లో



### మెటీరియల్ అంతా సరిచూసుకోవాలి

జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

వివరాలు-2లో



### నేడు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి ఉత్తరాంధ్రలో 22,493 ఓటర్లు

వివరాలు-2లో

### నేటి ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు బ్యాలెట్ బాక్సులతో
## తరలి వెళ్లిన ఉద్యోగులు

కంపెనీ కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ విజయకృష్ణ న్



**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్:**



ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ పోలింగు అధికారులకు తెలిపారు. బుధవారం స్థానిక జి.వి.ఎం.సి. హైస్కూలులో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల పోలింగు సామగ్రి పంపిణీ కేంద్రాన్ని జిల్లా కలెక్టరు పరిశీలించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియకు సంబంధించి సిబ్బంది అందరికీ శిక్షణ అందించడం జరిగిందని, ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలన్నారు. ప్రజాస్వామ్యానికి ఎన్నికలు ఎంతో విలువైనవని, ఎన్నికల ప్రక్రియలో మీ సేవలు చాలా ముఖ్యమని తెలిపారు. ఎన్నికల సామగ్రి తీసుకున్న సిబ్బంది అన్నీ సరిగా ఉన్నది తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఓటర్లు అందరూ చదువుకున్నవారేనని, ఓటింగు పట్ల అవగాహన కలిగినవారేనని, అందువల్ల ఎటువంటి యిబ్బందులు రావని, సిబ్బంది అందరూ సమన్వయంతో పోలింగు విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టరు తెలిపారు. పోలింగు సిబ్బంది పోలింగు కేంద్రాలకు వెళ్లుటకు, తిరిగి తీసుకొని వచ్చుటకు వాహనాలు ఏర్పాటు చేయడం జరిగిందని, రూటు వారీగా వారిని తీసుకువెళ్లి, పోలింగు అనంతరం తిరిగి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు.

పోలింగు సిబ్బందికి కావలసిన భోజన, వసతి ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలియజేసారు. పోలింగు అనంతరం

..మిగతా 2లో

### టిఎస్సార్ ఆధ్వర్యంలో వైభవంగా
# 40వ మహా కుంభాభిషేకం



**విశాఖపట్నం, ఫిబ్రవరి 26, మేజిక్ న్యూస్ :**

కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ టి. సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో విశాఖపట్నం ఆర్.కే.బీచ్ వద్ద మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని 40 వ మహా కుంభాభిషేకాన్ని వైభవంగా నిర్వహించారు. సాగరతీరాన బుధవారం ఉదయం 9.30 గంటల నుండి కోటీ 8 లక్షల శివలింగాలకు మహా కుంభాభిషేకాన్ని నిర్వహించారు. పంచామృతం, సుగంధ ద్రవ్యాలు, పళ్ళరసాలతో భక్తులచే స్వయంగా టిఎస్సార్ అభిషేకం చేయించారు. భక్తులకు రుద్రాక్షలు, పసుపు తాళ్ళు అందజేశారు. మధ్యాహ్నం స్వామి వారి కళ్యాణం, అనంతరం హెూమం జరిగింది. ఈ సందర్భంగా



..మిగతా 2లో

## మహాశివరాత్రి ఉత్సవాల్లో

# మంత్రి సంధ్యారాణి కుటుంబం

### పారమ్మతల్లి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు



విజయనగరం బ్యూరో, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్ :



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని స్త్రీ శిశు సంక్షేమం, గిరిజన శాఖా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, పారమ్మకొండ, పాచిపెంట మండలంలో శ్రీ పారమ్మతల్లి అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం శ్రీ పారమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అపర శివుడి అనుగ్రహంతో ప్రజలందరి జీవితాలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ, మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సుపరిపాలనలో ప్రజలకు సంక్షేమ ఫలాలు సంతృప్తికరంగా అందాలని, ప్రతీ ఇల్లు శోభాయమానంగా వెలుగొందాలని పారమ్మ తల్లిని వేడుకున్నారు. పారమ్మతల్లి దర్శనార్థం వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పారమ్మ కొండ శివాలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మంత్రి గారు మౌనవ్రతం పాటించి శివార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శివుని ఆరాధనలో భాగస్వాములయ్యారు.

# భక్తజన సంద్రం.. 'రామతీర్థం'

### -శివరాత్రి జాతరకు పోటెత్తిన భక్తులు

### -ఉమాసదాశివస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు





నెల్లిమర్ల, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్:

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం భక్తులు, యాత్రికులతో కిటకిటలాడింది. శ్రీరామ, శివనామ స్మరణతో భక్తజన సంద్రంగా మారింది. వేకువజామున 4 గంటల నుంచే దేవస్థానానికి భక్తుల రాక మొదలైంది. ప్రధాన ఆలయం సీతారాముల ఆలయానికి, క్షేత్రపాలకులు ఉమాసదాశివస్వామి వారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఈ ఆలయాల వెలుపల ప్రధాన రహదారిపై కూడా క్యూలైన్లు కొనసాగాయి. రామస్వామి వారి ఆలయంలో రామచంద్ర ప్రభువుకు అర్చకులు సాయిరామాచార్యులు, కిరణ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారిని పలురకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు. క్షేత్రపాలకులు ఉమాసదాశివస్వామి వారికి ఆలయ అర్చకులు మల్లికార్జున శర్మ పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలు జరిపించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రెండు ఆలయాల్లో నిరంతరాయంగా దర్శనాలు కొనసాగాయి. శివరాత్రి పర్వదినాన విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల నుంచి విచ్చేసిన భక్తులు ఆలయ ప్రాంగణంలో కోలలతో జాగరణ చేశారు.

**భక్తులకు సౌకర్యాలు:**

ఇదిలా ఉంటే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు తాగునీరు, మజ్జిగ పంపిణీ చేశారు. పులిహోర ప్రసాదం ఉచితంగా అందజేశారు. క్యూలైన్లలో భక్తులకు నీడనిచ్చేందుకు టెంట్లు నిర్మించారు. అలాగే సతివాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. సీతారామునిపేట జంక్షన్లో ఉన్న అన్నదాన సత్రంలో నిరంతరాయంగా అన్నసమారాధన కార్యక్రమం కొనసాగింది.

**ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా చర్యలు:**

శివరాత్రి జాతర సందర్భంగా రామతీర్థం రహదారిలో ట్రాఫిక్ కు ఇబ్బంది తలెత్తకుండా సిఐ రామకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. నెల్లిమర్ల పట్టణంలోని రామతీర్థం జంక్షన్లో రద్దీని దృష్టిలో పెట్టుకుని, పూడమ్మతల్లి వనుం గుడి మీదుగా వాహనాలను మళ్లించారు. ఇటు నెల్లిమర్ల, అటు రణస్థలం నుంచి విచ్చేసే వాహనాలు రామతీర్థం గ్రామంలోకి వెళ్లకుండా బైపాస్ రోడ్డు మీదుగా మళ్ళించారు. అలాగే నెలివాడ, సీతారామునిపేట జంక్షన్లలో పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేశారు.

## టిఎస్సార్ ఆధ్వర్యంలో వైభవంగా

# 40వ మహా కుంభాభిషేకం



(మొదటి పేజీ నుంచి)

టి. సుబ్బరామిరెడ్డి ప్రసంగిస్తూ లోక కళ్యాణార్థం ప్రతి ఏటా మహా శివరాత్రి నాడు మహా కుంభాభిషేకం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక సేవలు అందించడం పుణ్య కార్యంగా భావించి విశాఖలో అనేక కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.మహా కుంభాభి షేకం సందర్భంగా ఆర్.కే.బీచ్ తీరానికి పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చారు.ఈ నేపథ్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి నగర ప్రముఖులు హాజరయ్యారు.

# ఎంఎల్సి ఎన్నికకు సర్వం సిద్ధం

పరిశీలకులను నియమించారు. జిల్లాలోని విజయనగరం, బొబ్బిలి, చీపురుపల్లి ఆర్డిఓ కార్యాలయాలవద్ద డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ సెంటర్లను ఏర్పాటు చేశారు. విజయనగరం డివిజన్లో 4 రూట్లు, చీపురుపల్లి, బొబ్బిలి డివిజన్లో రెండేసి రూట్లను ఏర్పాటు చేశారు. ఒక్కో రూట్ పర్యవేక్షణకు ఒక రూట్ ఆఫీసర్, ఒక సెక్టార్ ఆఫీసర్‌ను నియమించారు. ఆర్డిఓ కార్యాలయాలవద్ద పోలింగ్ సిబ్బందికి బుధవారం ఉదయమే ఎన్నికల సామగ్రిని అందజేశారు. మొత్తం 8 బస్సుల ద్వారా ఆయా పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది తరలివెళ్లారు. ఈ ప్రక్రియను ఎంఎల్సి ఎన్నికలకు ఏఆర్ఓగా వ్యవహరిస్తున్న జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.శ్రీనివాసమూర్తి, ఆయా డివిజన్ల ఆర్డిఓలు పర్యవేక్షించారు. జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ చీపురుపల్లిలో పర్యటించారు. ఆర్డిఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను, ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించారు. ఆర్డిఓ సత్యవాణితో మాట్లాడి ఏర్పాట్లను తెలుసుకున్నారు. పిఓలు, సెక్టోరియల్, రూట్ ఆఫీసర్లతో సమీక్షించారు. పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఎన్నిక ప్రక్రియను ప్రశాంతంగా, సజావుగా పూర్తి చేయాలని ఆదేశించారు.

# మెటీరియల్ అంతా సరిచూసుకోవాలి

### జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం,ఫిబ్రవరి,26, మేజర్ న్యూస్:

ఎన్నికల మెటీరియల్ అంతా సరి చూసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. శ్రీకాకుళం ఆర్డీఓ కార్యాలయం ఆవరణలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ఎంఎల్సీ (ఉపాధ్యాయులు) నియోజకవర్గంనకు సంబంధించి ఆర్డీఓ కార్యాలయం వద్ద ఎన్నికల పోలింగు మెటీరియల్ పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ మెటీరియల్ తీసుకున్న పోలింగు అధికారులను మెటీరియల్ అంతా తీసుకున్నారా లేదా అని ఒక్కొక్క మెటీరియల్ ను అడిగి చూపించమని కలెక్టర్ అడుగగా పోలింగు అధికారులు ఒక్కో మెటీరియల్ ను కలెక్టర్ కు చూపించారు. ఎన్నికల విధులకు ఏర్పాటు చేసిన సిబ్బంది అందరూ హాజరయ్యారా లేదని ఆర్డీఓ కార్యాలయం సిబ్బందిని అడుగగా ఆర్డీఓ కె. సాయి ప్రత్యూష మాట్లాడుతూ ఇద్దరు మాత్రం ఆరోగ్య సమస్యలు పై విధులకు హాజరుకాలేకపోయినట్లు వివరించారు. ఎన్నికల విధులకు ఎవరైనా హాజరుకాకపోతే ఎన్నికల నిబంధనలు ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆర్డీఓను ఆదేశించారు. మెటీరియల్ తీసుకొని మధ్యాహ్నం ఇక్కడే భోజనాలు చేసి పోలింగు కేంద్రాలకు బయలు దేరాలని చెప్పారు. పోలీసు సిబ్బంది వద్దకు వెళ్లి ఎవరెవరికి ఎక్కడ డ్యూటీలు వేశారో పోలీసులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం ఇక్కడే భోజనాలు చేసి ఇక్కడ నుండే పోలింగు కేంద్రాలకు బయలు దేరాలని, పోలింగ్ అనంతరం రిసెప్షన్ కౌంటర్లు వద్దే పోలింగు బాక్సులు అందజేయాల్సి ఉంటుందన్నారు. మూడు డివిజన్లలో పోలింగు మెటీరియల్ పంపిణీ చేసిన స్థలంలోనే తిరిగి రిసెప్షన్ కౌంటర్లు వద్ద పోలింగు అనంతరం బ్యాలెట్ బాక్సులు అందజేయాలని చెప్పారు. అంతా పరిశీలన చేసి రిసెప్షన్ కౌంటర్ వద్ద బ్యాలెట్ బాక్సులు అందజేయాలని చెప్పారు. అనంతరం శ్రీకాకుళం నుండి పోలింగు బాక్సులను విశాఖపట్నం తరలిస్తామన్నారు. ఆరుగురు పోలింగు సిబ్బంది నియమించినట్లు తెలిపారు. రూటుకి ఒక సెక్టార్ ఆఫీసర్, ఒక జోనల్ ఆఫీసర్ ఉంటారని, వీరికి పోలింగు కేంద్రాలకు వెళ్లేందుకు ఒక ఆర్టీసి బస్సులో పగడ్బందీగా పోలీసు బందోబస్తుతో పోలింగు కేంద్రాలకు చేరుకుంటారన్నారు. టెక్కలి, పలాస రెవెన్యూ డివిజన్ లలో చేస్తున్నట్లు పేర్కొన్నారు. పోలింగ్ నిర్వహించే తీరును పోలింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ ఎన్నికల అధికారి, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు, ఆర్డీఓ కె. సాయి ప్రత్యూష, ఎలక్షన్ డిటీలు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

### ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి ఉత్తరాంధ్రలో 22,493 ఓటర్లు






విశాఖపట్నం, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్ :

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికను గురువారం జరగనుంది. ఎన్నిక సజావుగా నిర్వహిం చేందుకు పటిష్ఠ ఏర్పాట్లు చేశారు. ఉత్తరాంధ్ర పరిధిలో ఉన్న ఆరు జిల్లాల్లో 22,493 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 13,508, మహిళలు 8985 మంది. శ్రీకాకుళంలో-5035, విజయనగరం-5223, పార్వతీపురం మన్యం-2333, అల్లూరి-1488, విశాఖపట్నం-5529, అనకాపల్లిలో-2885 మంది చొప్పున ఓటర్లు ఉన్నారు. ప్రతీ పోలింగ్ కేంద్రం వద్ద తాగునీటి సదుపాయం, షామియానాలు ఏర్పాటు చేశారు. ఓటర్లు సులభంగా పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లేందుకు పురుషులు, మహిళలకు వేర్వేరుగా క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఎన్నిక దృష్ట్యా ఉత్తరాంధ్రలో 144 సెక్షన్ అమల్లోకి వచ్చింది. ఉత్తరాంధ్ర పరిధిలో 123 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్నికను సజావుగా నిర్వహించేందుకు పీఓలు, ఏపీఓలు 148 మంది చొప్పున, ఓపీఓలు 295 మంది, 148 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించారు. ఇప్పటికే ఓటరు స్లిప్పులు పంపిణీ చేశారు గురువారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది . మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపడతారు, అదే నెల 8వ తేదీతో ఎన్నికల ప్రక్రియ ముగుస్తుంది.



# ఎమ్మెల్సీ ఎన్నికలకు పక్కాగా ఏర్పాట్లు.

### -ఆర్డీవో ఆధ్వర్యంలో ఎన్నికల సామగ్రి పంపిణీ.

### - పలాస డివిజన్ లో 1104 ఓటర్లు. -8 మండలాలలో 8 పాలింగ్ కేంద్రాలు.



పలాస,ఫిబ్రవరి 26,మేజర్ న్యూస్.

పలాస డివిజన్ పరిధిలోని 8 మండలాలకు సంభందించి ఎమ్మెల్సీ ఎన్నికలు గాను 1104 మంది ఓటర్లు ఉన్నారని వారిలో పురుష ఓటర్లు 798 కాగా,మహిళా ఓటర్లు 306 మంది ఉన్నారని పలాస ఆర్డీఓ జి.వెంకటేష్ తెలిపారు.మండలాల వారిగా పలాసలో 280 మంది,మందసలో 173 మంది, కంచిలిలో 89 మంది,ఇచ్ఛాపురంలో 111 మంది, కవిటిలో 94 మంది, సోంపేటలో 176 మంది, వజ్రపుకొత్తూరులో 78 మంది,నందిగాంలో 98 మంది ఓటర్లు ఉన్నారన్నారు.గురువారం జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా బుధవారం పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్నికల సిబ్బందికి సామాగ్రిని పంపిణీ చేయడం జరిగిందన్నారు.8 మండలాలలో జరిగే ఈ ఎన్నికలలో 8 పాలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పలాస మండలానికి సంభందించి పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పాలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని,మందసలో జిల్లా పరిషత్ హైస్కూల్,కంచిలి జిల్లా పరిషత్ హైస్కూల్, ఇచ్ఛాపురం ప్రభుత్వ బాలికల హైస్కూల్,కవిటి గవర్నమెంట్ హైస్కూల్,సోంపేట గవర్నమెంట్ హైస్కూల్,వజ్రపుకొత్తూరు గవర్నమెంట్ హైస్కూల్, నందిగాం జడ్పీ హైస్కూల్లో పాలింంగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఎన్నికలకు సంభందించి 40 మంది అధికారులకు ఎన్నికల విధులకు నియమించడం జరిగిందని, అంతేకాకుండా రిలీఫ్ అధికారులుగా మరో 23 మందిని నియమించడం జరిగిందన్నారు.

# శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయం పై రాజకీయాలు తగదు.

### -వైశ్యసంఘంలోని అవినీతిపై కమిటీ వేయాలి. -ఎన్నికల కోసం లేనిపోని నిబంధనలా. -రాష్ట్ర వైశ్య సంఘ ప్రధాన కార్యదర్శి కొంచాడ రాజాశ్రీకాంత్.



పలాస,ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్.

కాశీబుగ్గ శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయం పై కూడా రాజకీయ ధోరణి తో స్థానిక వైశ్య సంఘ నేతలు చూస్తున్నారని, వైశ్యసంఘంలో జరుగుతున్న అవినీతిపై తక్షణమే కమిటీ వేయాలని,సంఘ ఎన్నికల కోసం ప్రశ్నించేవారు నామినేషన్ వేయకుండా ఉండేందుకు లేని పోని నిభందనలు గవర్నర్ బాడీ చేపట్టడం సరికాదని రాష్ట్ర వైశ్య సంఘ ప్రధాన కార్యదర్శి కొంచాడ రాజాశ్రీకాంత్ ఆరోపించారు.కాశీబుగ్గ తిలక్ నగర్ లో గల ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను గతంలో అధ్యక్షుడిగా చేశానని,ఈ సారి కూడా నామినేషన్ వేయాలని భావించిన 50 ఏళ్ల వయస్సు నిభందన పెట్టి తాను నామినేషన్ వేసినా తిరస్కరించేందుకు గవర్నర్ బాడీ సిద్దపడుతుందన్నారు.50 ఏళ్ల కన్నా చిన్నవయస్సు వారు రాష్ట్ర, కేంద్ర మంత్రులుగా పనిచేస్తున్నారని,అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా వైశ్యసంఘం కొత్త రాజ్యాంగంతో నడుస్తుందా అని ప్రశ్నించారు. తనపై కోట్ని రమేష్ దాడి చేస్తే స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశానిని,50 ఏళ్ల వయసు పరిమితిపై కోర్టును ఆశ్రయించానని వీటి పేరుతో ఎన్నికల నిభందనలు పోలీస్ స్టేషన్, కోర్టుకు వెళ్లినవారు అనర్హులు అని ప్రకటించారని,ఎంతో మంది నాయకులు జైలుకు వెళ్లిన వారు కూడా ఎమ్మెల్యేలు, సిఎంలు కాలేదా అని ప్రశ్నించారు.తన హయాంలో కరోనా సమయంలో 8 లక్షల రూపాయలు సంఘ ఆదాయం బ్యాంక్ లో డిపాజిట్ చేశానని,నేడు ఎంత మేరకు సంఘ ఆదాయం డిపాజిట్ చేశారు అనేది ఎందుకు చెప్పడం లేదని,సంఘంలో జరుగుతున్న అవినీతి అందరికి తెలియాలన్నారు.వైశ్యులు 1400 మంది కుటుంబాలు ఉండగా 900 మంది సభ్యులుగా నమోదు చేసి,పేదలకు ఎందుకు ఓటు హక్కు ఇవ్వడం లేదు,దీనితో సంఘాన్ని ఏమి చేయాలని అనుకుంటున్నారని ప్రతీ వైశ్యుడు ఆలోచనలు చేయాలన్నారు.గవర్నర్ బాడీలో ప్రముఖులు పేర్లు వేయకుండా వారికి అనుకూలంగా ఉన్న వారికి వేసుకోవడంలో అక్కడ లొసుగులు కనిపిస్తున్నాయన్నారు. కోరంలేని సమావేశం పెట్టి తనను సస్పెండ్ చేయడం ఏమిటని ప్రశ్నించారు.సభ్యత్వం తొలిగించే అధికారం ఎవరికి లేదన్నారు. సంఘంలో జరుగుతున్న అవినీతిపై జిల్లా కలెక్టర్,ఎస్ పి లకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.దీనిపై సంఘ నాయకులు ప్రతీ సభ్యునికి సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# నేటి ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు బ్యాలెట్ బాక్సులతో తరలి వెళ్లిన ఉద్యోగులు

(మొదటి పేజీ నుంచి)

జివిఎంసి హైస్కూలు లో ఏర్పాటుచేసిన రిసెప్షను సెంటరులో బ్యాలెట్ బాక్సులు, మెటీరియల్ జాగ్రత్తగా అందజేయాలన్నారు. జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు పర్యవేక్షణలో పోలింగు సామగ్రి పంపిణీ చేసారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ కొరకు 10 కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లాలో 24 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక పోలింగు ఆఫీసర్, ఒక అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్ మరియు ఇద్దరు ఇతర పోలింగ్ అధికారులు, సిబ్బందిని నియమించుట జరిగింది. అలాగే ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక మైక్రో ఆబ్సర్వర్ ని నియమించుట జరిగింది. ప్రతి పోలింగ్ కేంద్రములో లోపల మరియు బయట 2 వెబ్ కెమరాలు ఏర్పాటు చేసి, పోలింగ్ ప్రక్రియ అంతటిని వెబ్ కాస్టింగ్ చేసి, దీనిని పర్యవేక్షించుటకు కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసారు. పోలింగ్ రోజున ప్రతి రెండు గంటలకు పోలింగ్ శాతం రిపోర్ట్ తీసుకొనుటకుగాను కలెక్టరు కార్యాలయంలో ఏర్పాట్లు చేయడం జరిగింది. 24 పోలింగ్ కేంద్రాలకు 10 సెక్టార్ ఆఫీసర్లు మరియు 10 మంది రూట్ ఆఫీసర్లను నియమించారు. ఓటర్లు తమ ఓటుహక్కును ప్రశాంతంగా వినియోగించుకొనుటకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు మంచినీరు, ఎండ తగులకుండా టెంట్లు ఏర్పాటు చేయడం జరిగింది. పంపిణీ కార్యక్రమంలో రెవిన్యూ డివిజినల్ అధికారులు షేక్ ఆయిషా, వి.వి.రమణ, కలెక్టరు కార్యాలయ పరిపాలనాధికారి బి.వి.రాణి, ఎలక్షన్ సెక్షను సూపరింటెండెంటు ఎస్.ఎస్.వి.నాయుడు, తహశీల్దార్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# స్మశాన వాటికకు రహదారి నిర్మాణం

## గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేష్ వెల్లడి



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్:**

మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలోని స్మశాన వాటికకు సరి అయిన రహదారి లేకపోవడంతో గ్రామస్తులు స్మశాన వాటికకు వెళ్లేందుకు ఇబ్బందులకు గురవు తుండే వారు. స్మశాన వాటికకు వెళ్లేందుకు ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో పూర్తిస్థాయిలో రహదారి సౌకర్యం కల్పించేందుకు గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) తగు చర్యలు చేపట్టారు. గ్రామపంచాయతీ అభివృద్ధికి మంజూరు అవుతున్న 15వ ఆర్థిక సంఘం నిధులతో రహదారి నిర్మాణం కు ప్రతిపాదనలను సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో తయారు చేయించిన అనంతరం రహదారి నిర్మాణం చేపట్టారు. ప్రధాన రహదారి జంక్షన్ నుంచి స్మశాన వాటిక వరకు కంకర రహదారిని నిర్మాణం చేపట్టారు. గ్రామపంచాయతీ అభివృద్ధికి సర్పంచ్ మహేష్ ప్రత్యేక దృష్టిసారించారు. ఇప్పటికే గ్రామంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ప్రజల మన్ననలను పొందుతున్నారు.

# శివనామస్మరణతో మార్మోగిన శైవక్షేత్రాలు



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్ :**

మహాశివ రాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని శివాలయాల్లో శివనామస్మరణతో మార్మోగాయి. వేకువ జాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని, అభి షేకములతో పాటు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని గిజబ గ్రామం లోని శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి ఆలయం, శివ్వా%శీ% గ్రామంలోని పవిత్ర నాగావళి నది తీరమున ఉన్న శ్రీఉమారామ లింగేశ్వర స్వామి ఆలయం, నాగూరు గ్రామం లోని శ్రీచంద్రశేఖర స్వామి ఆలయం, అదే విధ%శీ%గా గరుగుబిల్లి, రావుపల్లి, రావివలస, తోటపల్లి, పెద్దూరు, గొట్టివలస, తదితర గ్రామాల్లోని శివాలయాల్లో కార్తీక మాసం సంద ర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాద%శీ%ను అంద జేశారు. గిజబ గ్రామంలోని శ్రీకాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో గ్రామ పంచాయితీ సర్పంచ్ మండల భాగ్యలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు మరడాన సింహాచలంనాయుడు, మాజీ ఎంపీటీసీ సభ్యులు మండల శంకరరావు, మాజీ సర్పంచ్ మర డాన కృష్ణ%శీ%నాయుడు, కమిటీ సభ్యులు మరడాన గౌరీశంకర్రావు, తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అదే విధంగా భక్తు లకు ప్రసాదము పంపిణీ చేశారు.

# రావివలసకు పోటెత్తిన భక్తులు



**టెక్కలి మేజర్ న్యూస్: 26**

టెక్కలి మండలం రావివలస శ్రీ ఎండల మల్లికార్జున స్వామి ఆలయానికి బుధవారం భక్తులు పోటెత్తారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి తరలివచ్చారు. భక్తుల సౌకర్యార్థం దేవాదాయశాఖ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వేకువజాము నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.

# బారులు తీరిన భక్తులు



**డుంబ్రిగుడ, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్:-**

మండలంలో శివరాత్రి మహోత్సవాలు ఘనంగా జరిగింది. మండలంలోని కురిడిలోని శ్రీశ్రీశ్రీ భ్రమరాంభ సమేత మల్లిఖార్జున స్వామి వారి దేవాలయంలో భక్తులు బారులు తీరారు. ఉదయం ప్రత్యేక పూజలు అనంతరం ఆలయ ధర్మకర్త మండలి ప్రతినిధులు మధ్యాహ్నం 3000 మంది భక్తులకు అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. నాలుగు గంటలకు 1008 బిందెలతో స్వామి వారికి జలాభిషేకాన్ని నిర్వహించి, శివపార్వతులకుకల్యాణాన్ని నిర్వహించి ఘనంగా ఊరేగించారు. గిరిజన సంప్రదాయ నృత్యం థింసా, సాంస్కతిక కార్యక్రమాలతో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా జరిగింది.

# ఘనంగా మహాశివరాత్రి వేడుకలు.



**పాయకరావుపేట ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్.**

మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని గోపాలపట్నం శివారు పెద్దిరాజుపాలెంలో ఉన్న శ్రీ కాశీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో భారీ అన్న సమారాధన నిర్వహించారు. స్వామివారి ఉత్సవ విగ్రహాలను గ్రామంలో ఊరేగించారు. స్వామి వారి కళ్యాణం, ఏక రుద్రాభిషేకం నిర్వహించినట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ జగతా శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గొర్ల రమణ, సిద్ధ బత్తుల సత్యనారాయణ, కట్ట వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## గుళి పద్ధతిలో చోడి పంట విధానం పై

# రైతులుకు అవగాహన



**పాచిపెంట, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్:**

మండలంలో గల పి కోనవలస గ్రామంలో గుళి పద్ధతిలో చోడి పంట పండించే విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రకృతి సేద్యపు అధికారి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో గుళి పద్ధతి చోడి పంటపై అవగాహన కల్పిస్తూ చోడి పంట పండించే విధానాన్ని మండల వ్యవసాయ శాఖ అధికారి కొల్లి తిరుపతిరావు వివరించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు మాట్లాడుతూ రైతులతో మమేకమై గుళి చోడి నాట్లు వేశారు. సాధారణ పద్ధతి కంటే గుళి పద్ధతిలో రెట్టింపు చోడి పంట దిగుబడి వస్తుందని కాబట్టి రైతులు మెత్తని ఎత్తైన నారుమడి పోసుకొని 15 రోజులకు ఒక్కొక్క మొన అడుగున్నర దూరంలో నాటుకుంటే ఎక్కువ పిలకలు వస్తాయని తెలిపారు. ప్రతి 15 రోజులకు ఒకసారి ఎకరానికి 200 లీటర్ల ద్రవ జీవామృతాన్ని పంట కాలంలో నాలుగు లేదా ఐదు సార్లు పిచికారి చేసుకోవాలని, 15 రోజులకు ఒకసారి, 30 రోజులకు రెండవసారి అంతర కృషి చేయాలని, గడ్డి లేకుండా చూసుకుంటే అధిక దిగుబడి సాధ్యమని తెలిపారు. నాటిన 25 రోజులుకు తేలికైన చెక్కను అడ్డంగా లాగాలని దానివలన కుదుళ్ళు బాగా కదిలి పిలకలు ఎక్కువగా వస్తాయని తెలిపారు. రైతు గూనాపు రామారావు మాట్లాడుతూ ప్రకృతి సేద్య పద్ధతిలో వరి పండించినప్పుడు అధిక దిగుబడి సాధించానని అన్నారు. తప్పనిసరిగా ఇప్పుడు కూడా గుళి పద్ధతిలో అధిక దిగుబడి సాధిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి సేద్య సిబ్బంది సురేష్, తిరుపతి నాయుడు, కుమార్ మరియు సుమలత పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లోని శివాలయాల్లో

# అన్నప్రసాద వితరణ కార్యక్రమం

**మహాశివరాత్రి సందర్భంగా భారీ ఎత్తున అన్నప్రసాద వితరణ**

**గిజబలో గంగాడ శ్రీను,సత్తెమ్మ దంపతులు ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ**

**పెద్ద ఎత్తున పాల్గొని అన్నప్రసాదం స్వీకరించిన భక్తులు**



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్:**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని శివాలయాల్లో బుధవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం భారీ ఎత్తున జరిగింది. ఈమేరకు మండల పరిధిలోని గిజబ గ్రామంలోని శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి ఆలయం, శివ్వా%శీ% గ్రామంలోని శ్రీ ఉమా రామలింగేశ్వరస్వామి ఆల యం, గరుగుబిల్లి గ్రామంలోని శ్రీ అమరేశ్వరస్వామి ఆలయం, పెద్దూ రు గ్రామంలోని శివాలయంలో భారీ ఎత్తున అన్నప్రసాద వితరణ కార్య క్రమంను నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని శివాలయాల్లో నిర్వహిం చిన అన్నప్రసాద వితరణ కార్య క్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదమును స్వీక రించారు. గిజబ గ్రామంలోని శ్రీకాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో నంది వానివలస గ్రామానికి చెందిన గంగాడ శ్రీను, సత్తెమ్మ దంపతులు అన్నప్రసాద వితరణ కార్యక్రమంను నిర్వహించారు.

# గిజబలో ఘనంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం



**గరుగుబిల్లి ,ఫిబ్రవరి26 ,మేజర్ న్యూస్:**

మండల పరిధిలోని గిజబ గ్రామంలోని శ్రీకాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో మహా శివరాత్రి పర్వ దినము పురస్కరించుకుని బుధ వారం శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈసందర్భంగా విగ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, మండల మండపారాధనలు ,కంకణధారణ, తదితర పూజా కార్యక్రమాలు జరి గాయి. అనంతరం ఆలయ ప్రాంగణం లో శివపార్వతుల కళ్యాణ మహోత్స వమును శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి ఆలయ అర్చకులు శ్రీనివాసుశర్మ ఆధ్వర్యంలో రుత్వికులు కిషోర్ బాబు, శ్రీనివాస్, ఆర్ శేషుబాబు, కిరణ్ బాబు, ప్రతాప్ బాబు, ప్రశాంత్ బాబు లు,నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో మాజీ ఎంపిటిసి సభ్యులు మండల శంకర్రావు, గ్రామ పంచాయతీ సర్పంచ్ భాగ్యలక్ష్మి దంపతులు, ఎంపీటీసీ సభ్యులు మరడాన సింహాచలంనాయుడు దంపతులుతోపాటు, గ్రామానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివ పార్వతుల కళ్యాణము ను జరిపించుకున్నారు. అదేవిధంగా కళ్యాణంలో పాల్గొన్న భక్తులు ప్రత్యేక పూజలు జరిపారు.సాయం కాలం గ్రామంలోని ఆయా వీధులలో మేళ తాళాలతో ఘనంగా స్వామి వారి తిరువీధి మహోత్సవమును నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరడాన గౌరీశంకర్రావు, మరడాన అశోక్ కుమార్, మండల పకీరునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామివారి తిరువీధి మహోత్సవం

**గరుగుబిల్లి, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్:**



మహా శివరాత్రి పర్వదినము సందర్భంగా మండల పరిధిలోని ఆయా గ్రామాలలో బుధవారం సాయంకాలం శ్రీస్వామివారి తిరువీధి మహోత్సవమును ఘనంగా నిర్వ హించారు. ఈమేరకు మండల పరిధి లోని బురదవెంకటాపురం, గిజబ, గరుగుబిల్లి, పెదూరు,నాగూరు, తది తర గ్రామాల్లో మేళ తాళాలతో పల్లకి లో శ్రీస్వామివారి తిరువీధి మహోత్స వమును ఘనంగా నిర్వహించారు. తిరువీధి మహోత్సవ%శీ% సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. తిరువీధి మహోత్సవం సందర్భంగా భక్తులకు స్వామివారి ప్రసాదమును పంపిణీ చేశారు.బురదవెంకటాపురం గ్రామం లో బొత్స చక్రధర్, బొత్స జగదీష్, తదితరుల ఆధ్వర్యంలో తిరువీధి మహోత్సవం జరిగింది. గిజబ గ్రామం లో నిర్వహించిన తిరువీధి మహోత్స వములో గ్రామ పంచాయతీ సర్పంచ్ మండల భాగ్యలక్ష్మి, ఎంపిటిసి సభ్యులు మరడాన సింహాచలం నాయుడు, మాజీ సర్పంచ్ మరడాన కృష్ణంనాయుడు, మాజీ ఎంపీటీసీ సభ్యులు మండల శంకర్రావు, ఆల య కమిటీ సభ్యులు మరడాన అశోక్ కుమార్, తదితరులు పాల్గొ న్నారు.

# పోలింగ్ కేంద్రం వద్ద పక్కాగా ఏర్పాట్లు: తహశీల్దార్



**చీపురుపల్లి ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్:**

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పట్టణంలోని పోలింగ్ కేంద్రాన్ని తహశీల్దార్ ఎన్ రాజారావు బుధవారం పరిశీలించారు. ఓటర్లకు అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఆయన ఈ సందర్భంగా చెప్పారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 వరకు పోలింగ్ ఉంటుందని, జిల్లాపరిషత్ (బాయ్స్) ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంలో 129 మంది ఉపాధ్యాయులు గురువారం తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్టు తెలిపారు. ఎన్నికల సిబ్బంది సమయానికి ముందే పోలింగ్ కేంద్రాలకు చేరుకొని పోలింగ్ కి తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

## ఎల్బీపీ అగ్రహారంలో

# కరెంట్ షార్ట్ సర్క్యూట్ తో పూరీలు దగ్ధం



**బుచ్చయ్యపేట, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్:**

మండలంలో ఎల్బీపీ అగ్రహారం గ్రామానికి చెందిన సానబోయిన అప్పారావు గత కొన్ని లుగా గ్రామంలో పూరీ ఇంటిలో నివసిస్తున్నాడు. బుధవారం అప్పారావు తన భార్యతో కలసి పొలం పనులకు వెళ్లారు. ఇంట్లో ఎవరు లేని సమయంలో విద్యుత్ సర్క్యూట్ అయ్యి మంటలు చెలరేగాయి. ఇంటి పై భాగం లో ప్లాస్టిక్ కవర్ కప్పి ఉండడంతో మంటలు లోపల చెలరేగాయి మంటలను అదుపు చేయటానికి స్థానికులు ప్రయత్నాలు విఫ్లమయ్యాయి. చుట్టుపక్కల వారు చోడవరం అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. సుమారు రెండు లక్షల 50 వేలు ఆస్తి నష్టం ఉంటుందని అప్పారావు తెలిపారు. ఇంట్లో వస్తువులు ఫ్యాన్, బీరువా, బట్టలు, వంట సామాగ్రి, అన్ని ఖాళీ బూడిదయ్యాయి. అప్పారావు కి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# ఘనంగా మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ పుట్టినరోజు వేడుకలు



**చీపురుపల్లి ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్:**

మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ జన్మదినోత్సవ వేడుకలు స్థానిక వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా వైసీపీ ప్రచార విభాగం అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మాజీ జడ్పీటీసీ మీసాల వరహాల నాయుడు, చీపురుపల్లి నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు బెల్లాన వంశీకృష్ణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అలాగే స్థానిక బాబూజీ వృద్ధాశ్రమంలో వృద్ధులకు, చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, పండ్లు, రొట్టెలు అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గం వాలంటీర్ల విభాగం అధ్యక్షులు బెల్లాన త్రినాథరావు, నియోజకవర్గం సంస్కృతిక విభాగం అధ్యక్షులు ఇప్పిలి గోవిందరావు, టౌన్ పార్టీ అధ్యక్షులు పతివాడ రాజారావు, ఇప్పిలి తిరుమల, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల పాల్గొన్నారు.

# నీలకంఠేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే బగ్గు..



**నరసన్నపేట ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్ :**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నరసన్నపేట పట్టణంలోని శివాలయాలు భక్తులతో నిండిపోయాయి. వేకువ జాము నుండి పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకున్న భక్తులు ఓం నమశ్శివాయ నామస్మరణతో శివలింగ దర్శనాన్ని చేసుకున్నారు. పల్లిపేట జంక్షన్ లోని శ్రీ శ్రీ శ్రీ ఉమా సహిత నీలకంఠేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదలను స్వీకరించిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి,నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ సాసుపల్లి కృష్ణబాబు, వార్డు సభ్యులు సంతోషి, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు.

# పోలింగ్ మెటీరియల్ ఇక్కడే సరి చూసుకోవాలి ఆర్డీఓ కె. సాయి ప్రత్యూష




శ్రీకాకుళం,ఫిబ్రవరి,26, మేజర్ న్యూస్: పోలింగ్ మెటీరియల్ ను పంపిణీ చేసిన స్థలంలోనే సరి చూసుకోవాలని శ్రీకాకుళం రెవెన్యూ డివిజనల్ అధికారి కె. సాయి ప్రత్యూష తెలిపారు. బుధవారం ఆర్డీఓ కార్యాలయం ఆవరణలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ఎంఎల్సీ (ఉపాధ్యాయులు) నియోజకవర్గంనకు సంబంధించి ఎన్నికల పోలింగు మెటీరియల్ ను పంపిణీ చేశారు. పోలింగ్ మెటీరియల్ అన్ని ఐటంలు అందినది లేనిది చూసుకోవాలని చెప్పారు. శ్రీకాకుళం డివిజన్ పరిధిలో రూట్ నంబర్ - 1లో శ్రీకాకుళం 34, శ్రీకాకుళం-35, గార-33, రూట్ నంబర్ - 2లో నరసన్నపేట - 31, పోలాకి-32, జలుమూరు - 24 ఉండగా రూట్ నంబర్ - 3లో ఆమదాలవలస - 30, సరుబుజ్జిలి - 25, బూర్జ - 26, పొందూరు-36 ఉన్నట్లు పేర్కొన్నారు. రూట్ నంబర్-4లో ఎచ్చెర్ల - 39, లావేరు-37, రణస్థలం - 38, జి. సిగడాం - 29 ఉన్నట్లు వివరించారు. డివిజనల్ పరిధిలో పిఓ, ఎపిఓ, సూక్ష్మ పరిశీలకులు కలిపి 109 పోలింగు సిబ్బంది సేవలు వినియోగిస్తున్నట్లు వెల్లడించారు. జోనల్ ఆఫీసర్లు-8, రూటు ఆఫీసర్లు-8 మంది సేవలు వినియోగిస్తున్నట్లు చెప్పారు.

# శ్రీముఖలింగేశ్వర స్వామిని దర్శించుకున్న కలెక్టర్ దంపతులు

**భక్తులకు ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేశాం**
**దర్శనాలకు భారీ ఎత్తున భక్తులు రాక**
**జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడి**



**శ్రీకాకుళం/జలుమూరు,ఫిబ్రవరి,26, మేజర్ న్యూస్:**

శ్రీముఖలింగేశ్వర స్వామి దేవాలయంలో దర్శనాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడించారు. శ్రీముఖలింగేశ్వర స్వామిని ఆయన కుటుంబ సభ్యులతో దర్శించుకుని వేదపండితుల నుండి ఆశీర్వాదాలు అందుకున్నారు.లి మహాశివరాత్రి సందర్భంగా శ్రీముఖలింగేశ్వర స్వామి వారి దేవాలయంలో మూడు రోజులు పాటు (ఈ నెల 26,27,28 తేదీల్లో ) జరుగనున్న మహాశివరాత్రి మహోత్సవ వేడుకల ఏర్పాట్లు పై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారం రోజుల నుండి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ఆర్డీఓ దగ్గరుండి అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించినట్లు తెలిపారు. దర్శనాలపై భక్తులతో మాట్లాడగా దర్శనాలు ఆలస్యం జరుగుతోందని చెప్పారని, లోపలికి వెళ్లి దర్శనాలు త్వరగా జరిగే విధంగా చేయాలని పంతులు గారుతో చెప్పినట్లు తెలిపారు. గత నాలుగేళు _గా ప్రసాదాలు పంపిణీ లేదని ఈ యేడాది ప్రసాదాలు తయారు చేసి పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. దర్శనాలు అనంతరం బయటకు వెళ్లే గేటు వద్ద భక్తులకు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తులకు తాగునీరు, మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇంకా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా దేవాలయం ఈఓకు తెలియజేయాలన్నారు. 27వ తేదీన భక్తులు కొంచెం తక్కువగా వస్తారని, 28వ తేదీన చక్ర స్నానాలకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చి పాల్గొంటారన్నారు. నాలుగు లేయర్ల బారికేడ్లు ఏర్పాటు చేయడమైనదని, నదిలో నీరు ఉండే విధంగా వంశధార ఎస్ఈ తో మాట్లాడి నదిలో నీరు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు చెప్పారు. గతంలో తాగునీటికి ఏర్పడిందని, ఈ అలాంటి ఇబ్బందులు లేకుండా దారిపొడవునా తాగునీరు సౌకర్యం, చక్ర స్నానాలు అనంతరం మహిళలకు డ్రస్ ఛేంజింగ్ రూంలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. శ్రీముఖలింగేశ్వర స్వామి దర్శనాలకు రాష్ట్రం నలు మూలనుండే కాకుండా మన పక్క రాష్ట్రమైన ఒడిషా రాష్ట్రం నుండి భక్తులు వస్తున్నట్లు చెప్పారు. దర్శనాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా పరిపాలన యంత్రాంగం తగు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. 28వ తేదీన భారీ ఎత్తున భక్తులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. తాగునీరు, పారిశుధ్య కార్యక్రమాలు, అగ్నిమాపక సిబ్బంది, వైద్య ఆరోగ్య సిబ్బంది టీంలు ఏర్పాటు చేయడమైనదని, ఇంత వరకు ఎలాంటి సమస్య తలెత్తలేదన్నారు. సిసి కెమేరాలు, డ్రోన్లు ఏర్పాటు ఏర్పాటు చేయడమైనదని, పోలీసు కంట్రోల్ రూం ఏర్పాటు చేయడమైనదని, నిరంతరం కంట్రోల్ రూం ద్వారా పోలీసులు పర్యవేక్షిస్తున్నారన్నారు. జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి వచ్చి పరిశీలించినట్లు ఆయన తెలిపారు. సమస్య తలెత్తకుండా అంతా పగడ్బందీగా పనిచేస్తామన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం..



**నరసన్నపేట ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్ :**

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం అయింది. నరసన్నపేట నియోజకవర్గంలో నాలుగు మండల కేంద్రాల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 200 మంది, పోలాకి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 93 మంది, జలుమూరు గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో 102 మంది, సారవకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 66 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారము అన్ని ప్రక్రియలను పూర్తి చేసినట్లు నరసన్నపేట తహసిల్దార్ సత్యనారాయణ తెలియజేశారు. నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్నికల ఏర్పాట్లు పరిశీలించిన తహసిల్దార్, నరసన్నపేట పోలీస్ సిబ్బంది. ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణకు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు సహకరించాలని, ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.



# శ్రీముఖలింగేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్,

**జలుమూరు ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్ :**

జలుమూరు: మహాశివరాత్రి సందర్భంగా శ్రీముఖలింగేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్, నరసన్నపేట నియోజకవర్గ యువ నాయకులు, పోలాకి జడ్పిటిసి సభ్యులు ధర్మాన కృష్ణ చైతన్య ఇతర వైసిపి నాయకులు.

# మల్లికార్జున స్వామి దర్శనంలో ధర్మాన..



**నరసన్నపేట ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్:**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నరసన్నపేట పట్టణం సంత తోటలో గల శ్రీ మల్లిఖార్జున స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్ , దక్షిణ కాశీగా పేరొందిన శ్రీముఖలింగంలో మధుకేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టిన మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్,యువ నాయకులు, పోలాకి జెడ్పీటీసీ లిడాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య నాలుగు మండలాల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రావివలస శివాలయంలో ప్రత్యేక పూజలు

**గరుగుబిల్లి, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్ :**



మండల పరిధిలోని రావి వలస గ్రామంలోని శివాలయంలో మహా శివరాత్రి పర్వదినం సంద ర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా శివరాత్రి సందర్భంగా వేకువ జాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని, అభిషేకములతో పాటు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు బంకుపల్లి మార్కండేయశర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు కమిటీ సభ్యులు ఉచిత ప్రసాద%శీ%ను అందజేశారు. మహా శివరాత్రి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో గు%శీ%ట్రేడ్డి రాంబాబు, వెంకట నాయుడు,తదితరులు పాల్గొ న్నారు



జలుమూరు :మహాశివరాత్రి సందర్భంగా శ్రీముఖ లింగేశ్వర స్వామిని దర్శించుకున్న కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు.

# భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలి: ఎస్ఐ

**చీపురుపల్లి ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్:**



అమ్మవారి యాత్ర మహోత్సవంలో భక్తులకు ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు వుండాలని ఆలయ కమిటీ నిర్వాహకులకు కోరినట్టు ఎస్ ఐ ఎల్ దామోదర్ రావు తెలిపారు. శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో జాతరకు సంబంధించిన ఏర్పాట్లను ఆయన బుధవారం పరిశీలించారు. మార్చి నెల మొదటి వారంలో జరగనున్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి జాతరకు సంబంధించి కమిటీ నిర్వాహకులు గవిడి నాగరాజు, దేవాదాయ శాఖ ఈవో శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరుగుతున్న ఏర్పాట్లను వారితో కలిసి ఆయన పరిశీలించారు. ప్రత్యేకించి జాతర జరిగే మూడు రోజులు పాటు ఆలయ ప్రాంగణానికి ఎదురుగా ఉన్న కళావేదిక వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు జరిగే సమయంలో భక్తుల రద్దీ ఎక్కువ వుంటుందని అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. కళావేదిక కు సమీపంలో తోటపల్లి కాలువ ఉన్నందున కాలువకు ఇరువైపులా భారీగా బారికేడ్లను ఏర్పాటు చేయాలన్నారు. పట్టణంలోని మూడు రోడ్ల కూడలి నుండి పుర్రేయవలస జంక్షన్ వరకు ఏర్పాటు చేస్తున్న విద్యుత్ దీపాలంకరణలతో పాటు భారీ లైటింగ్ సెట్టింగులు కూడా వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన పార్టీ చీపురుపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ విసనగిరి శ్రీనివాసరావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పారమ్మ కొండకు పోటెత్తిన భక్తులు

**శివనామస్మరణతో హోరెత్తిన శైవక్షేత్రాలు**
**అధిక సంఖ్యలో మొక్కులు చెల్లించుకున్న భక్తులు**

**పాచిపెంట, ఫిబ్రవరి26, మేజర్ న్యూస్:-**



మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పారమ్మ కొండపై జాతర అంగరంగ వైభవంగా జరిగింది. వేలాది మంది భక్తులు విచ్చేసి శివనామ స్మరణతో అమ్మవారి దర్శనం కోసం కొండపైకి వెళ్లి దర్శనం చేసుకున్నారు.చాలామంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు. గిరిజన మంత్రి సంధ్యారాణి ఆదేశాలతో సనాతన ధర్మ పరిషత్తు కమిటీ సభ్యులు భక్తులకు వసతి సౌకర్యములు ఏర్పాటు చేశారు. సుమారు 1880 పైబడి ఉన్న మెట్లను భక్తులు ఎక్కి శ్రీ పారమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది భక్తుల సంఖ్య భారీగా పెరిగింది. భక్తుల సౌకర్యార్థము రవాణా శాఖ 25 ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసింది. భక్తులు రాకపోకలకు అంతరాయం లేకుండా ఇబ్బంది పడకుండా ఏర్పాట్లు సమకూర్చారు. పారమ్మ కొండకు భక్తులుపోటెత్తారు.మంత్రి గుమ్మిడి సంధ్యారాణి దంపతులకు కమిటీ సభ్యులతోపాటు,ఈవో రమేష్ ఘన స్వాగతం పలికారు.ఆమె ఘనంగా పరమేశ్వరుడికి పూజలు నిర్వహించి శివలింగానికి అభిషేకం చేశారు. వచ్చేతెలుగు సంవత్సరం ఉగాది నుంచి నియోజకవర్గం, రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని పార్వతీ పరమేశ్వరులను మొక్కుకున్నారు.అలాగే మండలంలో గల సుమారు 18 శివాలయాలలో భక్తులు తెల్లవారుజాము రెండు గంటల నుంచి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. జిల్లాలో పాచిపెంట మండలంలోని అతిపెద్ద పారమకొండ జాతర ఘనంగా నిర్వహించారు.ఆంధ్రా -ఒడిస్సా రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. భక్తిశ్రద్ధలతో పార్వతి పరమేశ్వరులను పూజించారు. పారమ్మ కొండ పైకి ఎక్కే భక్తులు సౌకర్యార్థం విజయనగరం జిల్లా,పార్వతీపురం మన్యం జిల్లా నుంచే కాకుండా విశాఖపట్నం,శ్రీకాకుళం జిల్లాల నుంచి ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసి భక్తులు తరలి%శీ%చారు. పాచిపెంట మండలం పెద్ద చీపురు వలస గిరిజన గ్రామానికి దగ్గర్లో ఉన్న పారమ్మ కొండపై పారమ్మ తల్లి వెలసి 2 వేల సంవత్సరాలు అయింది. నాటి నుంచి కొలిచే భక్తులకు కొంగు బంగారమైన పారమ్మ తల్లిని భక్తితో పూజించేవారిని కరుణించేఅమ్మ వారు.బుధవారం నాడు మహాశివరాత్రి సందర్భంగా భక్తులంతా కరుణిచమ్మా.., కాపాడమ్మా అంటూ నినాదాలు చేస్తూ సుమారు 1800 మెట్లు కొండపైకి ఎక్కి పారమ్మ తల్లిని దర్శించుకున్నారు. కష్టపడి కొండపై ఎక్కిన భక్తులు తల్లిని దర్శించుకున్న వెంటనే వారి కష్టాలు మరిచిపోతారు.పారమ్మ తల్లి సన్నిధిలో తలనీలాలు సమర్పించుకున్నారు.జాతరకు 50వేల మంది భక్తులు విచ్చేసినట్టు ఆలయ కమిటీ సభ్యులు చెబుతున్నారు. భక్తులు పూజలు నిర్వహించి తరించారు. కొండ దిగువుభాగాన అన్న సమారాధన నిర్వహించారు. సుమారు పదివేల మందికి పైగా భక్తులకు సరిపడ అన్న ప్రసాదం తయారుచేసి పంపిణీ చేపట్టారు. కొండపైకి మెట్లు పైనుంచి ఎక్కే ముందుగా భక్తులు విగ్నేశ్వరుడును దర్శనం చేసుకొని కాలినడకన ప్రారంభిస్తారు.తరువాత పాండవుల గుహ వరకు సిమెంట్ రోడ్డు ఏర్పాటు చేయడంతో అంతవరకు ద్విచక్ర వాహనాలతో వచ్చి అక్కడ నుంచి కాలినడకన కొండ ఎక్కారు. అక్కడ పూజలు నిర్వహించి విఘ్నేశ్వరుని,సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని, దర్శించుకుని పూజలు నిర్వహించారు. తర్వాత కొండపై భాగానికి ఎక్కి అమ్మవారిని దర్శించుకున్నారు. గతంలో పగలు రాత్రి కొండ పై బాగానికి నడిచే భక్తులు చక్కగా పార్వతీ పరమేశ్వరలును దర్శించుకునేవారు. గత కొన్నేళ్లుగా భద్రతా దృష్ట్యా పోలీసుల ఆదేశాల మేరకు సాయంత్రం ఏడు గంటల లోపు కొండపైకి భక్తులను ఎక్కకుండా నిలిపివేస్తున్నారు.కారణంగా పారమ్మ కొండ కమిటీకి వచ్చే ఆదాయానికి గండి పడుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే గతంలో కంటే ఈ ఏడాది భక్తులకు రహదారి నిర్మాణం తో పాటు బస్సులు సదుపాయం కల్పించారు. ఇటువంటి ఇబ్బందులు కలగలేదని భక్తులు విలేకరులకు తెలియజేశారు.

**శివానామస్మరణ తో హెూరెత్తిన ఆలయాలు :-**

మహాపర్వదినంగా చూసే మహా శివరాత్రి కావడం వలన చాలా మంది భక్తులు ముందు గా నవగ్రహాలు పూజలు చేసి పాలాభిషేకం చేసి పూజలు నిర్వహించి న తరువాత శివాలయాలు దర్శించారు. మండలం లో 18 శివాలయాలు కూడా భక్తులు తో పోటెత్తాయి.తెల్లవారు జాము 3 గంటలనుంచి భక్తులు ఆలయాలు దగ్గర క్యూ కట్టారు. మంచాడవలస, పాంచాలి, పాచిపెంట, కర్రివలస, గురువునాయుడు పేట, తాడూరు తదితర గ్రామాలలో శివాలయాలు వద్ద పలు రకాల సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి భక్తులను అరించారు.

**భద్రత దృష్ట్యా పోలీస్ బందోబస్తు:-**

పారమకొండ జాతర పోలీస్ బందోబస్తు నడుమ ప్రశాంతంగా జరిగింది. సాలూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ,పాచిపెంట ఎస్సై కే వెంకట సురేష్ సిబ్బంది జాతరను విజయవంతం చేసారు. భక్తుల భద్రతా దృష్ట్యా 150 మంది పోలీసులను బందోబస్తు ఏర్పాటు చేశారు.

# పలు శివ దేవాలయాలలో మేయర్ దంపతులు ప్రత్యేక పూజలు



**ఆరిలోవ, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్**

మహాశివరాత్రి ని పురస్కరించుకొని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి దంపతులు 2వ జోన్ ఆరిలోవలోని పెదగదిలి, డైవర్స్ కాలనీ, గాంధీ నగర్ తదితర ప్రాంతాలలో మహాశివరాత్రి ని పురస్కరించుకొని పలు శివాలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ మహాశివరాత్రి నాడు శివపార్వతుల కళ్యాణం జరిగినట్టుగా నమ్ముతామని, అలాగే ఇదే రోజున లింగోద్భవం జరిగిందని పురాణాలలో చెప్పబడ్డాయి అన్నారు. పరమశివుడు పురుషుడిని సూచిస్తే, పార్వతీ దేవి ప్రకృతిని సూచిస్తుంది. సృష్టికి మూలమైన శక్తి చైతన్యాల కలయికను మహాశివరాత్రి పర్వదినంగా సూచిస్తుందన్నారు. అలాగే హిందువులు మహాశివరాత్రి నాడు ఉపవాసాలు, జాగారాలు చేసి తెల్లవారుజామున స్నానం ఆచరించి శివ దర్శనం చేసుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. పెదగదిలి శివాలయం అధ్యక్షులు కోల రాంబాబు , ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే శంకర్ దంపతులు



శ్రీకాకుళం: శ్రీకాకుళం రూరల్ మండలం కిష్టప్ప పేట గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ పార్వతి సమేత కైలాశేశ్వర స్వామివారి కి. ఆలయ వ్యవస్థాపకులు ధర్మకర్త గొండు జగన్నాధ రావు దంపతులు, శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు స్వామి అమ్మవారకు ప్రత్యేక అలంకరణ జరిపి క్షీరాభిషేకం, పంచామృత అభిషేకం, నిర్వహించారు. వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక అలంకరణ జరిపారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో శంకర్ పాల్గొన్నారు. అనంతరం పెదపాడు వెలసిన శ్రీ మృత్యుంజయ స్వామి వారి , నగరంలోనిలోని ఉమా రుద్ర కోటేశ్వర దేవాలయంలో పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ, మహాశివరాత్రి గొప్ప పర్వదినమని ఈరోజు స్వామివారిని ఎవరు దర్శించుకుంటారు వారికి సకల శుభాలు కలుగుతాయని అన్నారు. జిల్లాలోని అన్ని శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయని, తెలుగువారి గొప్ప పండుగ ఎంతో భక్తి శ్రద్ధలతో ఈ మహాశివరాత్రి పాటిస్తారని తెలిపారు.



# గిరిజన ప్రాంతాల్లో జ్వరాలపై తక్షణ చర్యలకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు



**విజయనగరం బ్యూరో, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్ :**

జిల్లాలోని ఎస్.కోట మండల పరిధిలోని దారపర్తి సచివాలయ పరిధిలోని నాలుగు కొండశిఖర గిరిజన గ్రామాల్లో తలెత్తిన వైరల్ జ్వరాలపై జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆదేశాలను అనుసరించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ బుధవారం తక్షణ చర్యలను చేపట్టింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గిరిజన గ్రామాలైన కురిడి, గూనపాడు, శనగపాడు, రాయిపాలెంకు రెండు ర్యాపిడ్ రెస్పాన్స్ బృందాలను పంపించి జ్వరపీడితులను గుర్తించి వారికి గ్రామంలోనే వైద్య సహాయం అందించే ఏర్పాట్లను చేసినట్టు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.జీవనరాణి చెప్పారు. ఒక్కో బృందం రెండు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి బాధితులను గుర్తిస్తుందని, ఈ బృందంలో వైద్యాధికారితోపాటు ఏ.ఎన్.ఎం., ఆశ తదితరులు వుంటారని వివరించారు. ఎస్.కోట ఏరియా ఆసుపత్రిలో 11 మందిని చేర్పించి చికిత్స అందిస్తున్నామని, వీరందరికీ దద్దుర్ల(రేషెస్)తో కూడిన సాధారణ వైరల్ జ్వరాలే సోకాయని ఎవరికీ ప్రాణభయం లేదని వీరు కోలుకున్న వెంటనే డిశ్చార్చి చేస్తామని డి.ఎం.హెచ్.ఓ. చెప్పారు. ఏరియా ఆసుపత్రిని డి.ఎం.హెచ్.ఓ. డా.జీవనరాణి సందర్శించి జ్వరపీడితులకు అందిస్తున్న వైద్య సహాయాన్ని పర్యవేక్షించారు. వైద్యాధికారి డా.బి.శిరీష ఆధ్వర్యంలో వైద్యుల బృందం వారి చికిత్స ఏర్పాట్లు చూస్తోంది. గిరిజన గ్రామాల్లో అందరికీ వారి గ్రామంలోనే పూర్తిస్థాయి వైద్యం అందించి వారికి పూర్తిగా జ్వరం తగ్గే వరకు అవసరమైన మందులు అందించేందుకు ఏర్పాట్లు చేశామని డి.ఎం.హెచ్.ఓ. పేర్కొన్నారు. ఈ గ్రామాల్లో పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని వివరించారు.

# పలు శివ దేవాలయాలలో మేయర్ దంపతులు ప్రత్యేక పూజలు

**విశాఖపట్నం ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్ :**



మహాశివరాత్రి ని పురస్కరించుకొని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి దంపతులు 2వ జోన్ ఆరిలోవలోని పెదగదిలి, డైవర్స్ కాలనీ, గాంధీ నగర్ తదితర ప్రాంతాలలో మహాశివరాత్రి ని పురస్కరించుకొని పలు శివాలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూమహాశివరాత్రి నాడు శివపార్వతుల కళ్యాణం జరిగినట్టుగా నమ్ముతామని, అలాగే ఇదే రోజున లింగోద్భవం జరిగిందని పురాణాలలో చెప్పబడ్డాయి అన్నారు. పరమశివుడు పురుషుడిని సూచిస్తే, పార్వతీ దేవి ప్రకృతిని సూచిస్తుంది. సృష్టికి మూలమైన శక్తి చైతన్యాల కలయికను మహాశివరాత్రి పర్వదినంగా సూచిస్తుందన్నారు. అలాగే హిందువులు మహాశివరాత్రి నాడు ఉపవాసాలు, జాగారాలు చేసి తెల్లవారుజామున స్నానం ఆచరించి శివ దర్శనం చేసుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు.

# త్రిమూర్తి శివ జయంతి మహెూత్సవాల్లో మేయర్ గొలగాని

**విశాఖపట్నం, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్ :**



ఫిబ్రవరి 26 మహాశివరాత్రి పురస్కరించుకొని రైల్వే న్యూ కాలనీ ప్రాంతంలో త్రిమూర్తి శివ జయంతి మహెూత్సవాలు శ్రీ బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో నిర్వహించే శివారాధన కార్యక్రమంలో బుధవారం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ధర్మస్థాపనకై భగవంతుడు శివుడి రూపంలో ఈ భూమిపై అవతరించాడని, సకల జీవులకు ఆధారం శివుడేనని, ఈ మహా శివరాత్రి పర్వదినాన శివయ్యకు దీపారాధన జాగారం చేస్తే సకల పాపాలు తొలగిపోతాయని, ప్రతి ఏటా ప్రజాపిత బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో త్రిమూర్తి శివ జయంతోత్సవాలు ఘనంగా నిర్వహించడం సంతోషమని, సకలజనులు సుఖ సంతోషాలతో ఉండాలని నగరం అభివృద్ధి జరగాలని కోరుకున్నట్లు మేయర్ తెలియజేశారు

# శివయ్యకు "వాసుపల్లి" ప్రత్యేక "పూజలు" - ప్రజలందరికీ "శివరాత్రి శుభాకాంక్షలు" తెలిపిన మాజీ ఎమ్మెల్యే గణేష్ కుమార్

**విశాఖపట్నం, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్ :**



మహాశివరాత్రి పర్వదినాన పాత పోస్ట్ ఆఫీస్ శివాలయంలో మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, పలు అనుబంధ సంఘాల అధ్యక్షులతో కలిసి స్వామివారి స్వహస్తాలతో శివలింగానికి పాలభిషేకం చేశారు. స్వామివారి కరుణాకటాక్షం దక్షిణ నియోజకవర్గ ప్రజలపై, పార్టీ నేతలపై, ముఖ్యంగా తమ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఆయురారోగ్యాలు సుఖశాంతులు కలగాలని మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్కుమార్ ఆకాంక్షించారు. ఏడాదికి ఒకసారి వచ్చే ఈ మహా శివరాత్రి రోజున శివయ్యను మనస్ఫూర్తిగా ఆరాధించి ఉపవాసాలు దీక్షలతో రాత్రులు జాగారం చేసి నదులు లేదా సముద్రంలో స్నానమాచరించడం హిందూ సాంప్రదాయమని అన్నారు. ఈ సందర్భంగా దక్షిణ నియోజకవర్గ ప్రజలకు, శ్రేయోభిలాషులకు, వైఎస్ఆర్సిపి పార్టీ ముఖ్య నేతలకు కార్యకర్తలకు అందరికీ శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో .వైఎస్ఆర్సిపి విశాఖ జిల్లా ఆర్టిఏ అధ్యక్షులు వడ్డది దిలీప్,29 వ వార్డ్ అధ్యక్షులు పీతల వాసు,30వ వార్డ్ అధ్యక్షులు దశమంతల మాణిక్యాలరావు మరియు చిన్ని, సౌత్ సోషల్ మీడియా అధ్యక్షులు బేవార మహేష్, సౌత్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకుల శ్యామ్,దశమంతల రామలక్ష్మి,కోన శంకర్,అరుగుల రాజు,సాగర్,రాము, వేణు,బంగారి సత్యం,చింతకాయల వాసు, చేపల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు సర్వం సిద్ధం

**-15పోలింగ్ కేంద్రాలకు మెటీరియల్ పంపిణీ -వినియోగించుకోనున్న 2,333 మంది ఓటర్లు -కేంద్రాలకు తరలివెళ్లిన ఎన్నికల అధికారులు -ఎన్నికల వేళ జిల్లాలో నిషేధాజ్ఞ ఉత్తర్వులు జారీ-పార్వతీపురం జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్**









**పార్వతీపురం, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్ :**

జిల్లాలో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికకు సర్వం సిద్ధమైనట్లు జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. 27వ తేదీన జిల్లావ్యాప్తంగా ఎమ్మెల్సి ఎన్నిక జరగనున్న నేపథ్యంలో కలెక్టర్ కార్యాలయంలో పోలింగ్ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన బుధవారం ఉదయం జరిగింది. తొలుత పంపిణీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, జేసీ,సబ్ కలెక్టర్, డీఆర్ఓకు పలు సూచనలు చేశారు. మెటీరియల్ పంపిణీలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 15 మండలాల్లో గల అన్ని పోలింగ్ కేంద్రాలకు మెటీరియల్ పంపిణీ చేసినట్లు చెప్పారు. ఎన్నికల దృష్ట్యా జిల్లాను ఆరు జోన్లుగా విభజించి, సెక్టోరియల్ అధికారుల ఆధ్వర్యంలో వాహనాల్లో పోలింగ్ మెటీరియల్ తో ఎన్నికల అధికారులు, సిబ్బంది తరలివెళ్లినట్లు పేర్కొన్నారు. 27వ తేదీ ఉదయం 8.00 గం.ల నుంచి సాయంత్రం 4.00 గం.ల వరకు ప్రతీ కేంద్రంలో పోలింగ్ జరగనుందని అన్నారు. జిల్లాలో 2,333 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని, వారంతా తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని అన్నారు. ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా తగిన ఏర్పాట్లు చేశామని, వారందరికీ ఓటర్ స్లిప్పులను కూడా పంపిణీ చేసినట్లు చెప్పారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటుచేయడమైందని, వికలాంగుల కొరకు పోలింగ్ కేంద్రాల వద్ద వీల్ ఛైర్లు సమకూర్చినట్లు తెలిపారు. వేసవి దృష్ట్యా ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఎండ తగలకుండా షామియానాలు, తాగు నీరు ఏర్పాటుచేశామని వివరించారు.ఎన్నికల సంఘం నిబంధనల మేరకు అన్ని చర్యలు చేపట్టామని కలెక్టర్ వివరించారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా పోలింగ్ ముగిసే వరకు జిల్లాలో ప్రత్యేక నిషేధ ఆంక్షలు ఉంటాయని అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా ఉండేందుకు పోలింగ్ కేంద్రం నుంచి 200 మీటర్ల పరిధిలో ఐదుగురు మించి గుమిగూడకుండా నిషేదాజ్ఞలు విధించినట్లు చెప్పారు. అలాగే చట్ట వ్యతిరేకంగా గుమిగూడటం, సభలు, ర్యాలీలు నిర్వహించడం చేయరాదని తెలిపారు. రాజకీయ పక్షాలకు చెందిన పోస్టర్లు, కరపత్రాలు, బ్యానర్లు వంటి వాటిపై కూడా నిషేధాజలు వర్తిస్తాయని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక, సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలత, రూట్ అధికారులు, సెక్టోరియల్, ప్రిసిడింగ్, అసిస్టెంట్ ప్రీసీడింగ్ అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శివనామస్మరణ తో మార్మోగిన శివాలయాలు

**-మహాశివరాత్రి పురస్కరించుకొని పెదబొండపల్లి ఆలయం వద్ద అన్న సమారాధన**







**పార్వతీపురం,ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్ :**

మహాశివరాత్రి పురస్కరించుకొని పార్వ తీపురం మండలం పెదబొండపల్లి గ్రామం ఉమా రామలింగేశ్వరస్వామి దేవాలయం ఘనంగా అన్న సమరదన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఆలయ అర్చకులు కాపారపు పెద రామలింగస్వామి,వెంకట రమణ,ఆధ్వర్యంలో శివునికి ప్రత్యేక అభిషే కాలు, కొబ్బరి కాయలతో రుద్రాభిషేకాలు, ప్రత్యేక పూజలు, మహిళలతో కుంకుమ పూజలు, రామలింగస్వామికి, లింగానికి నిర్వ హించారు. అనంతరం తీర్ధ ప్రసాదసలాని పంచిపెట్టారు. గ్రామపెద్దలు, ఎంపీటీసీ మండల పకీరు నాయుడు ఆధ్వర్యంలో సాయంత్రం, రాత్రి భజన కార్యక్ర మాలు నిర్వహించారు. అనంతరం ఆలయం ఆవరణలో అన్న సమారాధన కార్యక్రమాన్ని బుధవారం సుమారు ఐదు వేలమందికి అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చుట్టు పక గ్రామాలనుంచి సుడిగాం, పుట్టూరు, దిబ్బగుడివలస, తాళ్ళబురిడీ ,బంధలుప్పి ఎంఆర్నగరం, వెంకంపేట, పార్వతీపురం అడ్డపుశీల కాశీవిశ్వేశ్వర ఆలయం లో ఘనంగా పూజలు నిర్వహించారు.అన్నదాన కార్యక్రమానికి సూదుర ప్రాంతాలనుంచి నుంచి భక్తులు తరలి వచ్చి రామలింగేశ్వర ప్రసాదాలను స్వీకరించారు. ఎంతో మహిమాన్వితమైన వందల సంవత్సరాల చరిత్ర ఉన్న రామలింగేశ్వర స్వామి దేవాలయం నందు, మహాశివరాత్రి వేడుకలు ఆలయ కమిటీ సభ్యులు యం పి టి సి సభ్యులు మండల పకీరు నాయుడు వంగపండు కృష్ణమూర్తి, రామదండీ శ్రీనివాసరావు,మండల ధనుంజయ నాయుడు, జక్కు జోగినాయుడు, వంగపండు కృష్ణ, పోల తాత బాబు, మారడాన శ్రీరాములు తదితరులు సేవా కార్యక్రమాలను అందజేసారు. సందర్భంగా మూడు వేల మందికి అన్న సంతర్పణ కార్యక్రమం జరిగింది.

# రాయగడ నుండి గుంటూరు కు ఎక్స్ప్రెస్ రైలు సర్వీస్ వెయ్యాలి.

**గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 26 (మేజర్ న్యూస్).**

ఒరిస్సా రాష్ట్రం రాయగడ రైల్వే డివిజన్ అయిన నేపథ్యంలో రాయగడ నుండి పార్వతీపురం, విజయనగరం, విశాఖపట్నం మీదుగా విజయవాడ- గుంటూరుకు ఎక్స్ప్రెస్ రైలు సదుపాయం కల్పించాలని రైల్వే ప్రయాణికుల సంఘం, ఎన్జీవో అసోసియేషన్, రెడ్ క్రాస్ సొసైటీ, లైన్స్ క్లబ్ ఇతర సంస్థల ప్రతినిధులు రైల్వే శాఖకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ రైలు సదుపాయం కల్పిస్తే ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి వెళ్లడానికి ప్రజలకు, ఉద్యోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వీరు చెబుతున్నారు. ఈ రైలు వలన పార్వతీపురం మన్యం జిల్లా రాయగడ జిల్లా, విజయనగరం జిల్లా ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, కావున రైల్వే అధికారులు పరిశీలించాలని ఈ సంఘాల నాయకులు కిషోర్, మంచి పల్లి శ్రీరాములు, బి ఎన్ బి రావు లు కోరుతున్నారు. ఈ మేరకు ఎమ్మెల్యేలు ఎంపీలు కూడా ఈ రైల్వే సర్వీస్కు చొరవ చూపాలని ఈ ప్రాంత గిరిజన ప్రజలు కోరుతున్నారు.

# భక్తులతో పోటెత్తిన శ్రీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం

**విశాఖపట్నం, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్ :**



మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జగదాంబ జంక్షన్ సమీపంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానం భక్తులతో పోటెత్తింది. బుధవారం తెల్లవారుజాము నుండి భక్తులు పెద్ద సంఖ్యలో బారులు దీరి శ్రీ విశ్వేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. శ్రీ స్వామివారికి విశేష అర్చనలు నిర్వహించారు రావిచెట్టు వద్ద మహిళలు దీపాలు వెలిగించి పరమశివుడ్ని ఆరాధించారు. ఆలయ మేనేజర్ అడపా దేవుళ్ళు, ఫెస్టివల్ ఆఫీసర్ కీర్తి శ్రీనివాసరావులు భక్తులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. మరోవైపు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయాన్ని అధునాతన విద్యుత్ దీపాలతో అలంకరించారు. మామిడి తోరణాలతో ప్రవేట్ ద్వారాన్ని ముస్తాబు చేశారు. వేద మంత్రాల మధ్య శ్రీ విశ్వేశ్వర స్వామికి రుద్రాభిషేకాలు నిర్వహించారు.

# గుంప సోమేశ్వరుడుని దర్శించుకున్న కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి.

**గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 26, (మేజర్ న్యూస్).**





కొమరాడ మండలంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి గుంప గ్రామంలో నాగవళి, జంఝవతి సంగమంలో స్వయంభుగా వెలసిన సోమేశ్వరున్ని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం సోమేశ్వరుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సోమేశ్వరుని అనుగ్రహంతో నియోజకవర్గంలోని ప్రజలందరి జీవితాలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. సోమేశ్వరుని దర్శనానికి క్యూ లైన్ లో ఉన్న భక్తులకు వాటర్ బాటిల్స్ ను పంపిణీ చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షులు శేఖర్ పాత్రుడు, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కద్రక మల్లేశ్వరరావు, తెదేపా నాయకులు రాఘవ, కోలా రంజిత్ కుమార్, కొండయ్య, అనిల్, తదితరులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ నీలకంఠేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి.

**గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 26, (మేజర్ న్యూస్).**



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి కురుపాం మండలం, గుమ్మ గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ శ్రీ శ్రీ నీలకంఠేశ్వర స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అపర శివుడి అనుగ్రహంతో ప్రజలందరి జీవితాలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ, మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతీ ఇల్లు శోభాయమానంగా వెలుగొందాలని నీలకంఠేశ్వర స్వామిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పీ.కొండయ్య, నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతమ్మ, ఏఎంసి మాజీ చైర్మన్ కోలా రంజిత్ కుమార్, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శివుని ఆరాధనలో భాగస్వాములయ్యారు.

# రేపటి ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి.

**గుమ్మలక్ష్మీ పురం, ఫిబ్రవరి 26 (మేజర్ న్యూస్).**

ఈనెల 27వ తేదీన ఉత్తరాంధ్రలో జరగబోవు ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా గుమ్మలక్ష్యం పురం మండలం, భద్రగిరి బాలుర గురుకుల పాఠశాల ఆవరణలో పోలింగ్ బూత్ ఏర్పాటు చేశారు. ఈ బూత్ కు విద్యుత్, త్రాగునీరు, తదితర అవసరాలన్నీ సంబంధిత అధికారులు సమకూర్చారు. పోలింగ్ సిబ్బంది పోలింగ్ బూత్లకు చేరుకున్నా పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేశామని ఎలివన్పేట పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బి. శివప్రసాద్ తెలిపారు.

# విద్యా శాఖలో పనిచేస్తున్న సిఆర్ఎంటి లకు మినిమం టైమ్ స్కేల్ ఇవ్వాలి.

## -యువగలంలో మంత్రి లోకేష్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి. -ఏపీ సిఆర్ఎంటిల హక్కుల సాధన కమిటీ కన్వీనర్ కాంతారావు.

గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 26, (మేజర్ న్యూస్).

రాష్ట్ర విద్యాశాఖలో మండల వనరుల కేంద్రాల్లో సిఆర్ఎంటిలుగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగస్తులు అందరికీ మినిమం టైమ్ స్కేల్ ను వర్తింపజేసి తమను ఆదుకోవాలని రాష్ట్ర సిఆర్ఎంటిల హక్కుల సాధన కమిటీ కన్వీనర్ కాంతారావు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ, గత ఎన్నికల లో నారా లోకేష్ నిర్వహించిన ఇవ్వగలం లో సిఆర్ఎంటి లకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాలని అన్నారు. తాము రాష్ట్ర విద్యా శాఖలో మండల వనరుల కేంద్రాలలో గత 14 సంవత్సరాల నుండి పనిచేస్తున్నామని, తాము రాష్ట్రంలో 3319 మంది విధులను అరకురా జీతాలతో విధులు నిర్వహిస్తున్నామని అన్నారు. పేపర్ నోటిఫికేషన్, ద్వారా రోస్టర్ పద్ధతిన ఎంపిక కాబడిన రాష్ట్రప్రభుత్వ కాంట్రాక్ట్ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్నామని అన్నారు. తామంతా పిజి, బీఈడీ, టెట్ అర్హతతో విధులను నిర్వహిస్తున్నామని అన్నారు. అలాగే తాము క్లస్టర్లలో విధులు నిర్వహిస్తూ, మండల విద్యాశాఖ అధికారుల ఆధీనంలో ఉంటూ ఎంఈఓ లకు సమాచారాలను ఇస్తున్నామని అన్నారు. అంతేకాకుండా పాఠశాలలు తెరిచే నాటికి స్టూడెంట్స్ కిట్లను, ప్రధానమంత్రి పోషన్, క్లస్టర్ ఉపాధ్యాయుల సమావేశాలను నిర్వహిస్తూ, మెగా పేరెంట్ మీటింగ్స్, నిర్వహిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం సమ్మె చర్చల్లో విద్యాసాఖమంత్రి తమకు మినిమం టైం స్కేలు ను ఇచ్చేందుకు రాష్ట్ర ఎస్ పి డి కి కూడా ఆదేశించారని అన్నారు. కానీ ఆ హామీ నేటికీ అమలు అవలేదని అన్నారు. అంతేకాకుండా ప్రస్తుత రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు లోకేష్ యువగళంలోను, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా తమను మినిమం టైమ్ స్కేల్ అమలు చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. ఈ హామీలను తక్షణమే అమలు చేయాలని వేడుకుంటున్నామని అన్నారు. తమకు మినిమం టైం స్కేల్ ఇచ్చి, శాశ్వత ఉద్యోగులుగా పరిగణించాలని, తమకు రానున్న డీఎస్సీలో వెయిటేజ్ ఇవ్వాలని అన్నారు. అలాగే తమకు ఈపీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని అన్నారు. ప్రస్తుతం క్లస్టర్లను కుదించడం వలన మిగిలిన సిఆర్ఎంటిలను పక్కమండలాలకు పోనివ్వకుండా లోకల్ మండలాల్లోనే ఉంచాలన్నారు. ఖాళీగా ఉన్న సిఆర్ఎంటి పోస్టులు భర్తీ చేయాలన్నారు. అలాగే తమకు ట్రావెల్లింగ్ అలవెన్సు ఇవ్వాలని, మరణించిన ఉద్యోగుల కుటుంబాలు బ్రతకడానికి భరోసాగా కారుణ్యానియామకం ద్వారా ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. స్కూల్ సందర్శనకు ఒక్కో స్కూల్ కి 1000 చొప్పున సంవత్సరంలో ఒకసారి ఇచ్చే మొబిలిటీ గ్రాంటు ను ఇవ్వాలన్నారు. హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని, అన్నీ రకాల లీవులు ఇవ్వాలని కోరారు. ఈయన వెంట రాష్ట్ర సి ఆర్ ఎం టి ల అధ్యక్షులు ఏ. పొలినాయుడు, రమేష్ జనరల్ సెక్రెటరీ, పీ. వెంకటరావు ఉన్నారు.

# సజావుగా ఎన్నికలు నిర్వహించండి

## -డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

పాడేరు, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్



శ్రీకాకుళం-విజయనగరం-విశాఖపట్నం ఉపాధ్యాయ ఎంఎల్ సి ఎన్నికల పోలింగ్ ను ఎటువంటి ఒత్తిడులకు లోను కాకుండా సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం స్థానిక తలారిసింగి ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడ ఎర్పాటు చేసిన నాలుగు జోన్ల, రూట్ల అధికారులు సిబ్బందితో మాట్లాడి తగు సూచనలు జారీ చేసారు. ప్రిసైడింగ్ అధికారులను పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టి అనుమాన నివృత్తి చేసారు. ఎటువంటి అనుమానాలకైనా ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల మేరకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల సామగ్రిని, బ్యాలెట్ బాక్స్ లను పరిశీలించారు. ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బంది హాజరు, రిజర్వ్ సిబ్బంది హాజరు, బస్సులను పరిశీలించారు. సాయంత్రంలోగా సబంధిత పోలింగ్ కేంద్రానికి పోలింగ్ సిబ్బంది చేరుకోవాలని, బుధవారం ఉదయం 08.00 గంటలకే పోలింగ్ ప్రారంభించాలని ఆదేశించారు. ఓటరు వద్ద గల ఫోటో గుర్తింపు కార్డు పరిశీలించాకనే బ్యాలెట్ పేపర్ అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ డా. ఎం జె అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, డిఆర్ఓ కే. పద్మలత, జోనల్ అధికారులు, రూట్ అధికారులు, పోలింగ్ నిర్వహణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శివనామ స్మరణతో మారుమోగిన పోతురాజు బాబు ఆలయం

రావికమతం ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్ :





మహాశివరాత్రి సందర్భంగా మండలములో కళ్యాణపులోవ లో బుధవారం ప్రారంభమైన పోతురాజు బాబు పెద్దింటి అమ్మ వార్ల ఆలయానికి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. దీంతో ఆలయం వద్ద, స్నాన ఘట్టాల వద్ద రద్దీ ఏర్పడింది. ఆలయానికి చేరుకునే ఏకైక మార్గమైన దొండపూడి నుంచి కళ్యాణపు లోవ వరకు బస్సులు, ద్విచక్ర వాహనాలు, కాలినడకన అధిక సంఖ్యలో భక్తులు రావడంతో రాకపోకలు స్తంభించిపోయయి . కొత్తకోట సీఐ జి.కోటేశ్వరరావు ఆధ్వర్యంలో సిబ్బంది శక్తి మేరకు కృషి చేసి ట్రాఫిక్ ను క్రమబద్ధకరించారు . దర్శనాల కోసం ఏర్పాటుచేసిన షామీయానాలు సరిపడకపోవడంతో ఎండలోనే దర్శనం కోసం భక్తులు బారులుతీరారు . ఎండోమెంట్ రెవెన్యూ పంచాయతీరాజ్ శాఖల సిబ్బంది భక్తులు అసౌకర్యానికి గురికాకుండా చర్యలు తీసుకున్నారు. తోపులోటలు తొక్కిసిలాటలు ఉద్రిక్తతలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ ఏడాది భక్తులకు అన్నప్రసాద పంపిణీ లేనప్పటికీ ఆలయం వద్ద జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కేంద్రం, దారి పొడుగునా వివిధ స్వచ్ఛంద సేవ సంస్థలు ఏర్పాటుచేసిన మజ్జిగ పంపిణీ కేంద్రాలు భక్తుల దాహార్తిని తీర్చాయి. చోడవరం ఎమ్మెల్యే కెఎస్ఎన్ రాజు నర్సీపట్నం ఆర్డిఓ వివి రమణ ఏఎస్పీ మోహన్ రావు రావికమతం తాసిల్దార్ బి వెంకటరమణ తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు.

# బివిపురంలో అంగరంగ వైభవంగా శివపార్వతుల పరిణయం

## -ప్రముఖ యజ్ఞ యాగకర్త ఎస్ వి ఎన్ ఎల్ శర్మయాజి నేతృత్వంలో కళ్యాణం -కళ్యాణం జరిపించుకున్న బొత్స చక్రధర్, జగదీష్, దంపతులు - పెద్ద ఎత్తున అన్నప్రసాదం స్వీకరించిన భక్తులు









గరుగుబిల్లి ,ఫిబ్రవరి26 ,మేజర్ న్యూస్:

మహాశివరాత్రి పర్వదిన ము పురస్కరించుకుని మండల పరిధిలోని బురదవెంకటాపురం గ్రామంలోని శ్రీజగదీశ్వరస్వామి ఆలయంలో బుధవారం శివ పార్వ తుల కళ్యాణ మహోత్సవం అంగ రంగ వైభవంగా జరిగింది. ఈసంద ర్భంగా విగ్నేశ్వరపూజ, పుణ్యాహ వాచనం, మండల మండపారా ధనలు ,కంకణధారణ, తదితర పూజా కార్యక్రమాలు జరిగాయి. అనంతరం ఆలయ ప్రాంగణంలో శివపార్వతుల కళ్యాణ మహోత్స వమును వీరఘట్ట%శీ%కు చెందిన ప్రముఖ యజ్ఞ యాగ కర్త అసంఖ్యా క దేవాలయాల ప్రతిష్టాపకులు ఎస్ వి ఎల్ ఎన్ శర్మ యాజి సంపూర్ణ పర్యవేక్షణలో రుత్వికులు నిర్వహిం చారు. శ్రీ జగదీశ్వరస్వామి ఆలయ ధర్మకర్తలు బొత్స చక్రధర్ దంప తులు, బొత్స జగదీష్ దంపతులు తోపాటు గ్రామానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివ పార్వ తుల కళ్యాణమును జరిపించుకు న్నారు. అదేవిధంగా కళ్యాణంలో పాల్గొన్న భక్తులు ప్రత్యేక పూజలు జరిపారు. మహాశివరాత్రి పర్వదిన%శీ% సంద ర్భంగా బొత్స చక్రధర్, బొత్స జగదీష్ ల, ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన కార్యక్రమంను నిర్వ హించారు. ఈ అన్నసమారాధన కార్యక్రమంలో బురదవెంకటాపురం గ్రామంతో పాటు పలు గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదమును స్వీక రించారు. సాయంకాలం గ్రామంలోని ఆయా వీధులలో మేళ తాళాలతో ఘనంగా స్వామి వారి తిరువీధి మహోత్సవమును నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ బొత్స లక్ష్మి, గ్రామ పంచా యతీ మాజీ సర్పంచ్ బొత్స జోగి నాయుడు, మాజీ ఎంపిటిసి బొత్స భూలక్ష్మి, బొత్స శ్రీరాములునాయు డు, తదితరులు పాల్గొన్నారు.

# శివనామ స్మరణతో మారుమోగిన దార మఠటం

## -వే కు వ జామునుడే దార మఠటం బారులు తీరిన భక్తులు





గొలుగొండ మండలం ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్

అనకాపల్లి జిల్లా, గొలుగొండ మండలంలో పాత మల్లంపేట పంచాయతీలోశ్రీశ్రీ దార మల్లేశ్వర స్వామి ఆలయం పురాతనం ఒక పూరిగుడిసెలో దేవస్థానం ఆధీనంలో ఉండేది 15.2.2003, అప్పటి గొలుగొండ స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బ్రాంచ్ మేనేజర్ గా పనిచేస్తున్న గొలుగొండ వచ్చిన శ్రీ భోగరాజు సుబ్రహ్మణ్యం భోగరాజు సూర్య శేషు దంపతులు చేతుల మీదగా ధార మల్లేశ్వర స్వామిగుడి నిర్మాణం చేయడం జరిగింది ఆ దంపతులు చేతుల మీదగా పక్కా భవన నిర్మానించి ప్రారంభోత్సవం చేయడం జరిగింది అప్పటిలో అప్పట్లో రహదారి లేక భక్తులు కాలినడకతో ఎడ్లబడలతో దర్శనానికి వెళ్లేవారు ఈ ఆలయం నిర్మాణం అనంతరం బ్యాంక్ మేనేజర్ సారథ్యంలో రైతులను ఒప్పించి మట్టి రోడ్డు నిర్మాణం చేయించారు అప్పటినుంచి అంచలంచలుగా రోడ్ నిర్మాణం చేసి ఇప్పుడు ఈ శివాలయానికి వేలాది మంది భక్తులు తరలిరావడం జరుగుతుంది దేవాదాయ ధర్మాదాయ శాఖ వారు అప్పటినుండి పట్టించుకోనప్పటికీ పాత మల్లంపేట పంచాయతీ లో ఈ ఆలయం ఉండటం వల్ల స్థానికంగా ఇప్పుడు ఉన్న సూపర్ సర్పంచ్ గెడ్డం ఆనంద్, గెడ్డం నానాజీ, ఆధ్వర్యంలో ఈ మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు భక్తులకు మరి కొంతమంది యూత్ కూడా ఈ శివాలయం వచ్చే వెళ్లే భక్తులకు అన్న సంతర్పణ కూడా చేయడం జరుగుతుంది. నర్సీపట్నం డిఎస్పి ఈ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఎక్కువగా పెట్టడం జరిగింది వాహనాలు ప్రతి గాని స్నానకటాల్లో ఇటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు తగు చర్యలు తీసుకొన్నారు ఈ కార్యక్రమంలో నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ గొలుగొండ ఎస్సై పి. రామారావు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మహాశివరాత్రి పర్వతనాన్ని చక్రముగా నిర్వహిస్తున్నారు.

# కళ్యాణపులోవ దర్శనానికి వెళ్లే భక్తులకు మజ్జిగ పంపిణీ






రావికమతం ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్:

పోతురాజు బాబు , పెద్దింటి అమ్మ వాళ్ళ శివరాత్రి ఉత్సవాలకు వెళ్లే భక్తులకు కొత్తకోట గ్రామానికి చెందిన వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు మజ్జిగ పంపిణీ చేశారు. వాసవి వనిత క్లబ్, ఫ్రెండ్స్ ఫర్ లైఫ్ స్వచ్ఛంద సేవా సంస్థలు కొత్తకోటలో స్టాల్ ఏర్పాటు చేసి ఈ రహదారుల వెళ్లే భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. గత ఐదు సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని సంస్థ సభ్యులు తెలిపారు. కొత్త రాజబాబు ఆలయం గిరిజన ప్రాంతంలో ఉన్నందున అక్కడికి వెళ్లే వేలాది మంది భక్తులకు తగిన పానీయాల దుకాణాలు లేనందున ప్రతి ఏటా భక్తులు కోరినంత మజ్జిగ పంపిణీ చేస్తున్నామన్నారు.

# మానసికదివ్యాంగ పిల్లలకు అన్న, వస్త్రదానం



విశాఖపట్నం, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్

శ్రీ మహా శివరాత్రి దుర్గాలమ్మ జాతర సందర్భంగా పూర్ణ మార్కెట్ వద్ద ఫౌండేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కిక్ బాక్సింగ్ లీగ్ ఆధ్వర్యంలో మానసిక దివ్యాంగ పిల్లలకు అన్న, వస్త్ర దానం చేశారు. బుధవారం దుర్గాలమ్మ ఆలయం ఎదురుగా జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లెబెన్షిల్ఫ్ డిసేబుల్డ్ ఫౌండర్ సరస్వతి దేవి కుమార్తె జి లక్ష్మి సూర్య శ్రీతో పాటు సెన్సార్ బోర్డు చైర్మన్ జివి రామచంద్రరావు, అక్రమాని వెంకటరావు హాజరై పిల్లలకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫౌండేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ కిక్ బాక్సింగ్ లీగ్ టెంకి దుర్గా ఆధ్వర్యంలో ప్రతి ఏటా చేస్తున్న ఈ సేవా కార్యక్రమం అభినందనీయమని కొనియాడారు. ఇలానే మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. టెంకీ దుర్గ మాట్లాడుతూ మానసిక వికలాంగుల పిల్లలకి వస్త్రాలతో పాటు అన్నదానం చేయడం ఎంతో ఆనందం కలిగిస్తాయన్నారు. అభం శుభం తెలియని అభాగ్యులను సాకిన సరస్వతి దేవి వారసులుగా జి లక్ష్మి సూర్య శ్రీ ఈ కార్యక్రమానికి హాజరవ్వడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కండిపల్లి శివ, బొందల అప్పలరాజు, శ్రీకాంత్, టెంకి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి పురస్కరించుకొని మెడికల్ క్యాంపు



మునగపాక ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్

మహాశివరాత్రి సందర్భంగా నాగులాపల్లిలో ప్రసిద్ధి చెందిన శ్రీశ్రీ పార్వతి వర్ధని పరమేశ్వరుల ఆలయంలో ఉదయము నుంచి అభిషేకాలు కుంకుమ పూజలు నిర్వహించారు, దీనిలో భాగంగా ఉచిత మెడికల్ క్యాంపును ఏ ఎన్ ఎం , వి పద్మ, ఏ గుణ లక్ష్మి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు, దేవాలయమునకు వచ్చిన భక్తులు నీరసంగా, అనారోగ్యంగా, బి. పి, షుగరు, జ్వరం ఉన్నవారికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను కూడా పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ బి అరుణ, పి సూర్యకుమారి, ఎస్ లక్ష్మి, ఎం శ్రావణి, ఆర్ చంద్రకాంతం తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ ఎన్నికలకు సామాగ్రితో చేరుకున్న సిబ్బంది




రావికమతం ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్:

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన సామాగ్రితో సిబ్బంది బుధవారం సాయంత్రం ఇక్కడికి చేరుకున్నారు. ఈ ఎన్నికలకు జిల్లా పరిషత్ హైస్కూల్లో బూత్ నెంబర్ 92 ఏర్పాటు చేశారు. గురువారం నిర్వహించనున్న ఎన్నికల్లో 52 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఈ ఎన్నికలకు సంబంధించి సిబ్బంది అబ్జర్వర్, మైక్రో అబ్జర్వర్, పోలీస్ సిబ్బంది పోలింగ్ కు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు.

## వాడ్రాపల్లి దక్షిణేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు



**మునగపాక ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్**

మండలంలో వడ్రపల్లి గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ దక్షిణేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ కు ఆలయ కమిటీ సభ్యులు మేల తాళాలతో స్వాగతం పలికారు, వేద పండితుల మంత్రోత్సవంతో దక్షిణేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు, మధ్యాహ్నం భారీ అన్న సమారాధనను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు, ఆలయ కమిటీ చైర్మన్ సూరిశెట్టి పరమేశ్వరరావు, సూరిశెట్టి శివాజీ, కాంగ్రేగుల నూక అప్పారావు, కొయిలాడ రాంబాబు,మెగా బ్రదర్స్ నూకరాజు, తదితరులు పాల్గొన్నారు

## డుంబ్రిగుడలో చేరిన పోలింగ్ సామగ్రి

**డుంబ్రిగుడ, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్:-**

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ నేపథ్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు సామాగ్రిలతో సిబ్బంది చేరుకున్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు కేటాయించిన పోలింగ్ కేంద్రంలో సిబ్బంది సీసీ కెమెరాల ఏర్పాట్లు, పోలిగ్ నిర్వహణపై సన్నాహాలు చేస్తున్నారు. పోలింగ్ కేంద్రంలో ముందస్తుగానే పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.

# నీలకంఠునికి నీరాజనాలు

### -బారులు తీరిన భక్తులు -జయతి శివాలయాన్ని దర్శించుకున్న మంత్రులు సంధ్యారాణి, శ్రీనివాస్

**మెంటాడ( మేజర్ న్యూస్ ) ఫిబ్రవరి 26:-**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయాలు భక్తులతోకితకిటలాడాయి. వేకువజాము నుంచే ఆలయాల్లో భక్తులు రద్దీ కనిపించింది.జయతి భ్రమరాంబిక మల్లిఖార్జున దేవాలయం,మెంటాడ,గురమ్మ వలస,పులిగుమ్మి శివాలయాలు శివనామస్మరణతో మార్మోగాయి.

**జయతి భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి దేవాలయాన్ని గిరిజన శాఖామంత్రి గుమ్మిడి సంధ్యారాణి, చిన్న,మధ్య తరహా పరిశ్రమలు శాఖ మంత్రి కె శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.**





**ఫిబ్రవరి26, మేజర్ న్యూస్ :**

మంత్రి సంధ్యారాణి మౌనవ్రతం పాటించారు.ఈ కార్యక్రమంలో ఆలయకమిటి చైర్మన్ చాపాణ జోగినాయుడు,టిడిపి శ్రేణులు చలుమూరి వెంకటరావు,జి అన్నవరం,రెడ్డి ఎర్నాయుడు, రామలింగేశ్వరరావు,పల్లి సింహాద్రి,రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.
1: పూజలు నిర్వహిస్తున్న మంత్రి సంధ్యారాణి 2:- జయతి లో బారులు తీరిన భక్తులు

## ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు విస్తృత బందోబస్తు

## - జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

**విజయనగరం క్రైం, ఫిబ్రవరి26, మేజర్ న్యూస్ :**



ఫిబ్రవరి 27న జిల్లాలో జరగనున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక ప్రశాంతయుతంగా, పారదర్శకంగానిర్వహించేందుకు జిల్లాలో ఏర్పాటు చేసిన 29 పోలింగు కేంద్రాల వద్ద విస్తృత బందోబస్తు ఏర్పాటు చేసినట్లుగా జిల్లాఎస్పీ వకుల్ జిందల్ ఫిబ్రవరి 26న తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - ఈ నెల 27న జిల్లాలో జరగనున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికను సజావుగా, ప్రశాంతయుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని భద్రత చర్యలుచేపట్టామన్నారు. జిల్లాలోని 27 మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన 29 పోలింగు కేంద్రాల వద్ద సుమారు 500 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు, భద్రత ఏర్పాట్లు చేసామన్నారు. పోలింగు కేంద్రంకు 200మీటర్లు పరిధిలో రాజకీయ పార్టీలు, మద్దతుదారులు ఎటువంటి టెంటులు, స్టాల్స్ ఏర్పాటు చేయకుండా పోలీసుఅధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఓటు హక్కు వినియోగించేందుకు వచ్చే ఓటర్లుకు ఇచ్చే స్లిప్స్ పై రాజకీయ పార్టీలు, వ్యక్తులకు సంబంధించిన ఎటువంటి గుర్తులు లేకుండా చూడాలన్నారు. ఓటు హక్కు వినియోగించు కొనేందుకు వచ్చే ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండాను, తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకొనే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ఎన్నికల అధికారులు, భద్రత విధులు నిర్వహించే పోలీసు అధికారులుమినహా ఎవ్వరూ కూడా పోలింగు కేంద్రాలకు 100మీటర్ల పరిధిలో సెల్ ఫోన్లు, వైర్లెస్ సెట్స్ వినియోగించుకుండా చూడాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. పోలింగు కేంద్రాలకు 200మీటర్ల పరిధిలో ఎవ్వరూ గుమిగూడి ఉండకుండాను, ఓటు హక్కును వినియోగించుకున్న ఓటర్లు పోలింగు కేంద్రం పరిసరాల్లో ఉండకుండా చూడాలన్నారు.పోలింగు కేంద్రం పరిసరాల్లోకి అనధికార వ్యక్తులు, వాహనాలను రాకుండా భద్రత ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు గాను రూట్ మొబైల్స్, స్ట్రైకింగ్ ఫోర్స్ లను, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ లను కూడా ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ ముగిసిన తరువాత బ్యాలట్ బాక్స్ లను విశాఖపట్నంకు సురక్షితంగా తరలించే విధంగాను, పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లును సంబంధిత డిఎస్పీలు, సిఐలు పర్యవేక్షించాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.

## రుషికొండ శివాలయాన్ని దర్శించుకున్న గంటా



**విశాఖపట్నం, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్ :**

మహా శివరాత్రిని పురస్కరించుకుని రుషికొండ బీచ్ లోని శివాలయాన్ని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పూజారులు ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పి.ప్రశాంత్, కార్పొరేటర్ లొడగల అప్పారావు, చెట్టిపల్లి గోపీ, గరే గుర్నాథ్, అప్పలరాజు, రాంబాబు, దొరబాబు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## 20 మద్యం సీసాలతో ఇద్దరు వ్యక్తులు అరెస్ట్.



**కొత్తవలస. ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్**

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ %+ూ% రాజశేఖర్ నాయుడు ఆదేశాల మేరకు , %మీూజ% ఎన్నికల కోడ్ నేపథ్యంలో డ్రై డే సందర్భంగా బుధవారం మండలంలోని పలు గ్రామాలలో ప్రొహిబిషన్అండ్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ తన సిబ్బందితో వెల్లి రహస్యంగా మద్యం అమ్ముతున్న వారి పై దాడులు నిర్వహించగా దేసపత్రునిపాలెంగ్రామానికి చెందిన జి రామకృష్ణ అనే వ్యక్తి దగ్గర 10 మద్యం సీసాలు లభ్యం కాగా అదేవిధంగా గనిసేట్టిపాలెం గ్రామాలకి చెందిన ఏ కుమారి అనే మహిళ దగ్గర 10 మద్యం సీసాలు లభ్యమయ్యాయి. మద్యం సీసాలను స్వాధీన పరుచుకొని జి రామకృష్ణ మరియు ఎ కుమారి అనే వ్యక్తులును అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసినట్లు సి ఐ జిఎస్ నాయుడు తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా అనధికారంగా మద్యం అమ్మిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ దాడుల్లో సబ్ ఇన్ స్పెక్టర్ వి.ఎన్. రాజు , సిబ్బంది హెచ్.సి , ప్రసాద్, వీర్రాజు, బి. ఆదినారాయణ, జి రమేష్, వి పుష్పలత తదితరులు పాల్గొన్నారు

# నాగవంశీయుల ఇలవేల్పు శ్రీ మరిడిమాంబ వార్షికోత్సవం



**భీమునిపట్నం, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్ :**

భీమిలి నాగవంశయుల ఇలవేల్పు శ్రీ శ్రీ శ్రీ మరిడిమాంబ అమ్మవారి 17 వ విగ్రహ ప్రతిష్ట వార్షికోత్సవం బుధవారం ఉదయం ఆలయం వద్ద పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు, నాగవంశ కులస్థులు యావన్మంది విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమం లో ఆలయ ధర్మకర్త గాడు అప్పలనాయుడు, జీవీఎంసీ 2 వ వార్డు కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి, నాగవంశ సంక్షేమ సంఘం నాయకులు కంటుభుక్త ముత్యాలరావు, గాడు సన్యాసి నాయుడు, సంకురభుక్త సూరిబాబు, కొండబాబు, అప్పికొండ నూకరాజు, లచ్చుబుగత గణపతి రావు, కనకల అప్పలనాయుడు, పూజారి తుమ్ము ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు





**రామభద్రపురం మేజర్ న్యూస్**

మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని బుధవారం తెల్లవారుజాము నుండి శివాలయాలు భక్తులతోకిటకిటలాడాయి పరమేశ్వరునికి అభిషేకాలు పూజలు పెద్ద ఎత్తున నిర్వహించారు ఆరికతోటలో మల్లేశ్వర స్వామి ఆలయంలో పురోహితులుజోగారావు ఆధ్వర్యంలో శివునికి పూజలు అభిషేకం నిర్వహించారు కొత్త రేగ ఉమామహేశ్వర ఆలయంలో పురోహితులు ప్రభాకర్ శర్మ ఆధ్వర్యంలో శివునికి అభిషేకాలు తేనాభిషేకం పాలాభిషేకం జలాభిషేకం పూజలు నిర్వహించారు నరసాపురం ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివునికి ఆలయ ధర్మకర్త జుక్కు రామనందఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు రామభద్రపురం గిరిజ రామలింగేశ్వర స్వామి ఆలయంలో పురోహితుడు నాగబాబు ఆధ్వర్యంలో పూజలు. ప్రత్యేకంగానిర్వహించారు ఈశాన్య ఈశ్వర స్వామి ఆలయంలో భక్తులు తో కిటకటలాడారు

## జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ



**రావికమతం ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్:**

కళ్యాణపులోవ పోతురాజు బాబు ఆలయ శివరాత్రి ఉత్సవాలకు వచ్చిన భక్తులకు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు భారీ స్థాయిలో మజ్జిగ పంపిణీ చేసింది. బ్యాంకు సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రతి ఏటా ఇక్కడికి వచ్చే భక్తులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేస్తున్నామని బ్యాంకు సీఈవో వర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం వెయ్యి లీటర్లు పెరుగు తో తయారు చేయించిన మజ్జిగను 80 వేల మంది భక్తులకు పంపిణీ చేశామన్నారు గురువారం కూడా ఇదే స్థాయిలో పంపిణీకి సిద్ధం చేస్తున్నామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బ్యాంకుకు చెందిన ఉన్నత స్థాయి అధికారులు డిజిఎం ఎమ్. అశోక్ కుమార్ జిఎం శ్రీనివాసరావు, రూరల్ మేనేజర్ ఎం.వి కిషోర్, నోడల్ ఆఫీసర్ , రామకృష్ణ రావికమతం డిసిసిబి మేనేజర్ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

**రామభద్రపురం మేజరు న్యూస్**



మండల కేంద్రంలో గురువారం జరుగునున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికలు ఆఫీసర్ జిల్లా పౌరసరఫ అధికారి మధుసూదన్ తెలిపారు మండల కేంద్రంలో ఉన్న పోలింగ్ స్టేషన్ బుధవారం పరిశీలించారు ఈ సందర్భంగా ఏర్పాట్లు తాసిల్దార్ ఆకుల సులోచన రాణి అడిగి తెలుసుకున్నారు ఇటువంటి అవాంఛనీయసంఘటనలు జరగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు బి ఎన్ ఎస్ ఎస్ 163 ప్రకారం 200 మీటర్లు దూరంగా ప్రజలు ఉండాలని నలుగురు ఐదుగురు గుమ్మ గుడి ఉండరాదని తెలిపారు పోలింగ్ స్టేషన్లో 82 మంది ఓటర్లు తన ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు ఈ సందర్భంగా పోలింగ్స్టేషన్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు పోలింగ్ సిబ్బంది పూర్తి సామాగ్రితో పోలింగ్ కేంద్రానికి చేరుకున్నారు ఎస్సై వెలమల ప్రసాద్ రావుఆధ్వర్యంలో గట్టి పోలీసు బంద్ బస్తుఏర్పాటు చేశారు

## ఉమా ధార మల్లేశ్వర స్వామిని దర్శించుకున్న నర్సీపట్నం డి.ఎస్.పి

**గోల్కొండ మండలం ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్**



గొలుగొండ మండలంలో పాత మల్లంపేట పంచాయతీలో శ్రీ ఉమా దార మల్లేశ్వర స్వామిని నర్సీపట్నం డి.ఎస్.పి పోతిరెడ్డి శ్రీనివాసరావు బుధవారం ఉదయం ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఉమా దార మల్లేశ్వర స్వామిని కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఏర్పాట్లను చేసిన భారీ బందోబస్తు వారికి ఇక్కడ ఎటువంటి అసంఘటన కార్యక్రమంలో జరక్కుండా చూడాలని వారికి సూచనలు తెలియపరిచారు

## సీతయ్య పౌండేషన్ లో మహా మృత్యుంజయ హెూమం"

**కంచిలి పిబ్రవరి 26(మేజర్ న్యూస్)**



కంచిలి మండలం తలతంపర గ్రామ సమీపంలోనున్న సీతయ్య ఫౌండేషన్ వానప్రస్థాశ్రమంలో.."లోక కళ్యానార్థం బుధవారం మహాశివరాత్రి పర్వదినమున నిర్వహించబడిన "మహా మృత్యుంజయ హెూమం"ను 121 దంపతులచే 121 హెూమ గుండములతో.. ఆధ్యాత్మికతతో "మృత్యుంజయ యాగం"ను నిర్వహించినారు.. ఈ యాగంను తిలకించిన వేలాది మంది భక్తులకు అన్నసమారాధనను సమర్పించారు. కంచిలి గ్రామ వాస్తవ్యులకు "సీతయ్య ఫౌండేషన్ తరుపున ప్రత్యేకమైన ధన్యవాదములు తెలియజేసారు. మాహా మృత్యుంజయ హెూమంలో భాగస్వామ్యం పంచుకున్న.. కంచిలి గ్రామ వాస్తవ్యులుకు మరియు సహచర సభ్యులు సానా. గణేష్ గారికి మరియు శ్రీ కిమ్మోజి. డిల్లేశ్వరరావు గారికి ఆశ్రమ వాసుల అబినందనలు తెలియజేసారు

## పోలింగ్ కు సర్వం సిద్ధం: ఎమ్మార్వో అజూ రఫీ జాన్.!





మెరకముడిదాం ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్.

గురువారం జరగనున్న టీచర్ ఎమ్మెల్సీ పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు మండల రెవెన్యూ అధికారి అజూ రఫీ జాన్ తెలిపారు. పోలింగ్ సిబ్బంది బుదవారం సాయంత్రానికి చేరుకున్నారని అన్నారు. మెరకముడిదాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 55 పొలింగ్ బూత్ లో పొలింగ్ నకు అవసరం అయిన ఏర్పాట్లు చేసామని, అలాగే ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట మైన చర్యలో బాగంగా ముందు జాగ్రత్తగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎమ్మార్వో అజూ రఫీ జాన్ తెలిపారు. పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.

## హ్యూమన్ రైట్స్ మె%శీ%బరుగా పూడి శ్రీకాంత్

రామభద్రపురం మేజర్ న్యూస్



బొబ్బిలి నియోజకవర్గం ఫోకస్ హ్యూమన్ రైట్స్ నెంబర్ గా రామభద్రపురం గ్రామానికి చెందిన పూడి శ్రీకాంత్ నియమతులయ్యారు ఈ మేరకు బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ కౌన్సిలర్ అధ్యక్షులు గౌరి నాయుడు శ్రీకాంత్ కు ధ్రువీకరణ పత్రం అందజేశారు ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి హ్యూమన్ రైట్స్ నెంబర్ గా నియమించినందుకు గౌరి నాయుడు కృతజ్ఞతలు తెలుపుతూ తన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని ప్రజలకు హక్కులకు భంగం కలగకుండా తన వంతు కృషి చేస్తానని తెలిపారు ముఖ్యంగా పేద ప్రజలకు అండగా ఉంటానని అన్నారు

## సీతయ్య పౌండేషన్ లో మహా మృత్యుంజయ హెూమం"





కంచిలి పిబ్రవరి 26(మేజర్ న్యూస్)

కంచిలి మండలం తలతంపర గ్రామ సమీపంలోనున్న సీతయ్య ఫౌండేషన్ వానప్రస్థాశ్రమంలో.."లోక కళ్యానార్థం బుధవారం మహాశివరాత్రి పర్వదినమున నిర్వహించబడిన "మహా మృత్యుంజయ హెూమం"ను 121 దంపతులచే 121 హెూమ గుండములతో.. ఆధ్యాత్మికతతో "మృత్యుంజయ యాగం"ను నిర్వహించినారు.. ఈ యాగంను తిలకించిన వేలాది మంది భక్తులకు అన్నసమారాధనను సమర్పించారు. కంచిలి గ్రామ వాస్తవ్యులకు "సీతయ్య ఫౌండేషన్ తరుపున ప్రత్యేకమైన ధన్యవాదములు తెలియుజేసారు. మాహా మృత్యుంజయ హెూమంలో భాగస్వామ్యం పంచుకున్న.. కంచిలి గ్రామ వాస్తవ్యులుకు మరియు సహచర సభ్యులు సానా. గణేష్ గారికి మరియు శ్రీ కిమ్మోజి. డిల్లేశ్వరరావు గారికి ఆశ్రమ వాసుల అబినందనలు తెలియజేసారు

## భక్తులతో కిటకిటలాడుతున్న శివాలయాలు



ఆనందపురం ఫిబ్రవరి26 మేజర్ న్యూస్

ఆనందపురం మండలంలోని గ్రామాలలో ఉన్న శివాలయాలు భక్తులతో నిండిపోయాయి. మండలంలోని ఆనందపురం , కుసుదవాడ, గిడిజాల గుడిలోవ. బోని గ్రామాలలో ఉన్న శివాలయాలు తెల్లవారుజాము నుండి భక్తులు శివాలయాల్లో పూజలు చేపట్టారు. ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేశారు చాలా గ్రామాలలో అన్నదాన కార్యక్రమాలకు ఏర్పాట్లు చేశారుఅనందపురం మండలంలోని బోని గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ అమరేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో శివరాత్రి సందర్భంగా గురువారం భారీ అన్నసంతర్పణ నిర్వహించబడుతుందని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. బోని గ్రామ , రాణి పేట ప్రజలు, ఎస్సీ కాలనీ , చుట్టుపక్కల ఉన్న పుర ప్రజలందరూ ఈ కార్యక్రమానికి విచ్చేసి స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించవలసిందిగా కోరారు.

## జగన్నాథపురం గ్రామ పంచాయతీలో బ్రహ్మకుమారిస్ ఆధ్యాత్మిక కార్యక్రమం ఘనంగా నిర్వహణ:



బొబ్బిలి, ఫిబ్రవరి 26: మేజర్ న్యూస్:

బొబ్బిలి మండలం జగన్నాధపురం గ్రామపంచాయతీలోని టీచర్స్ కాలనీలో (యుద్ధ స్తంభం దరి) మహాశివరాత్రి సందర్భంగా బుధవారం బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో విశిష్ట ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం నూతనంగా నిర్మించిన బ్రహ్మకుమారిస్ ఆధ్యాత్మిక భవనంలో జరగగా, గ్రామ సర్పంచ్ బొద్దల పద్మ సత్యనారాయణ , ఎంపీటీసీ రౌతు తిరుపతిరావు అతిథులుగా హాజరై ఈ పవిత్ర వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారిస్ అక్కయ్య బీకే రాజేశ్వరి గారు ఆధ్యాత్మికత, ధ్యానం, మరియు నైతిక జీవన విధానాలపై ముఖ్యమైన సందేశాలను అందించారు. మనోశాంతిని పెంపొందించుకునేందుకు ధ్యానం ఎంత ముఖ్యమో వివరిస్తూ, సమాజంలో సౌహార్దతను పెంపొందించుకోవడం, శివుని ఆధ్యాత్మిక మార్గాన్ని అనుసరించడం వంటి విశేష విషయాలను ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి నలుమూలల నుండి, భక్తులు పెద్ద ఎత్తున హాజరై భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా, సర్పంచ్ మరియు ఎంపీటీసీ గౌరవింపబడగా, వారు బ్రహ్మకుమారిస్ సంస్థ చేస్తున్న సేవలను ప్రశంసిస్తూ, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన బ్రహ్మకుమారిస్ అక్కయ్య బీకే రాజేశ్వరి గారు తమ కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా బొబ్బిలి ప్రాంతంలో ఆధ్యాత్మిక మార్గదర్శనం అందించేందుకు నిరంతరం కృషి చేస్తామని అన్నారు. ఈ వేడుక మహాశివరాత్రి పర్వదినాన శివుని మహత్యాన్ని ప్రతిబింబిస్తూ, గ్రామ ప్రజలందరికీ ఆధ్యాత్మిక శాంతి మరియు శుభ సంకల్పాలను అందించిన గొప్ప కార్యక్రమంగా నిలిచింది.

## రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి.

### -ఆప్కాబ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ జీ.వి. ఎన్. రాజు.





గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 26 (మేజర్ న్యూస్).

రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆప్కాబ్ విజయవాడ జనరల్ మేనేజర్లు కే. శ్రీవిద్య, సురేష్ బాబు, తులసీదాస్ అన్నారు. ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ, గిరిజన రైతులు తమ పంటల్లో ప్రకృతి వ్యవసాయపరంగా పండించి అధిక లాభాలను పొందవచ్చని అన్నారు. విజయవాడ ఆప్కాబ్ జనరల్ మేనేజర్లు బృందానికి ప్రకృతి వ్యవసాయ విధానాల వలన కలిగే ప్రయోజనాల గూర్చి జట్టు ట్రస్ట్ ముఖ్య సలహాదారు, రైతు సాధికార సంస్థ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ డి.పారి నాయుడు వివరించారు. అనంతరం నాబార్డ్ ఆర్థిక సహకారంతో, జట్టు సంస్థ పర్యవేక్షణలో జీవ కార్యక్రమాలు అమలు చేస్తున్న గుమ్మలక్ష్మీపురం మండలంలోని ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రేగిడి గ్రామంలో కద్రక పుద్దెమ్మ పొలంలో పలు పంటలు, రాయగడజమ్ము గ్రామంలో తాడంగి అరుణ మా తోట లోని అంతర పంటలు, తాడంగి అమరావతి శ్రీ వరి పద్ధతి, పువ్వుల శ్రీను మా తోటలోని సమగ్ర వ్యవసాయ విధానంలో పలురకాల పంటలు, కోళ్ల పెంపకం, గొర్రెల పెంపకం, పశుపోషణ మొదలైన వ్యవసాయ అనుబంధ కార్యక్రమాలను గురించి వివరించారు. బాతుగుడబ గ్రామంలో అజీమ్ ప్రేమ్ జీ ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో, జట్టు సంస్థ పర్యవేక్షణలో నిర్మించిన చెక్ డ్యాము ను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో వారు మాట్లాడుతూ, ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి తమవంతు సహకారం అందిస్తున్నాయని, ఏడాది పొడవున పంటలు పండించుకోవడం వారికి ఉన్న పూర్తి స్తాయి విస్తీర్ణంలో అన్ని రకాల పంటలు పండించుకోవడంతో పాటు అధిక దిగుబడులు పొందేందుకు సూచనలు, సలహాలు, మెలకువలు ఇవ్వడం, వాటిని పాటించేటట్లు చేయడం జరుగుతుందని అన్నారు. అందుకు అనుగుణంగా అప్కాబ్ ద్వారా తమ బ్యాంకు పరిధిలోని రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందించి, తగు ఋణ సదుపాయం కల్పించడంతో పాటు కోపరేటివ్ బ్యాంక్ ద్వారా ఏర్పాటు చేసిన గోడౌన్ లను ఉపయోగించుకోవడం ద్వారా రైతు కుటుంబాలు మరింత త్వరితంగా ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి చేయూత అందించడం జరుగుతుందని అన్నారు.ఈ అవకాశాన్ని గిరిజన రైతులు సద్వినియోగం చేసుకోవాలని, పేదవాని నుంచి ధనవంతులు వరకు నేటి పరిస్థితుల్లో ఆరోగ్యం కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని చెప్పారు. అందుకు ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే ఆహార ఉత్పత్తులు వినియోగించడం ఏకైక మార్గమని, రాబోయే రోజుల్లో ఈ ఉత్పత్తులకు అధిక డిమాండ్ ఏర్పడడం జరుగుతుందని, ప్రకృతిని సఖల జీవరాసులకు సంరక్షించడానికి ఈ ప్రకృతి వ్యవసాయమే పరమార్ధంగా నిలుస్తుందని అన్నారు. అందుకు ప్రతి వ్యక్తి ఒక సైనికునిగా పనిచేసి ఫలితాలు సాధించి దేశానికి, రాష్ట్రానికి, గ్రామాలకు ప్రతి ఒక్కరు ఆదర్శవంతంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్కాబ్ విజయవాడ అసిస్టెంట్ జనరల్ మేనేజర్లు మోహన్ కృష్ణ, శరీన్, జయశ్రీ, శరత్, అనీల్ కుమార్, సాయ్ చందన, యమున మరియు ఇతర టీం సభ్యులు మరియు జట్టు ట్రస్ట్ సిబ్బంది జీవ ప్రాజెక్ట్ మానిటరింగ్ అధ్యక్షులు తాడంగి జమ్మయ్య, కార్యదర్శి కీలక చిరంజీవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మహా శివరాత్రి విశిష్టత ను తెలుసు కోవాలి.

### -శ్రీ సత్య సాయి విద్యా విహార్ ట్రస్ట్ చైర్మన్ రామేశ్వరరావు.



పలాస, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్.

మహాశివరాత్రి విశిష్టతను ప్రతి ఒక్క విద్యార్థి తెలుసుకోవాలని శ్రీ సత్య సాయి విద్యా విహార్ ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరరావు కోరారు.పలాస మండలం రామకృష్ణా పురం శ్రీ సత్య సాయి విద్య విహార్ లో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం రుద్రాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మ పరిరక్షణకు ప్రతిరూపం పరమశివుడని,నిస్వార్ధంగా లోకానికి వెలుగులు పంచేది ఆయనేనని అన్నారు.పరమశివుని భక్తి శ్రద్ధలతో స్మరించుకుంటే సంపూర్ణంగా ప్రతి ఒక్కరికి విజయాలు సిద్ధిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరరావు దంపతులు,ప్రిన్సిపాల్ ప్రీతి.చౌదరి దంపతులు,ఉపాధ్యాయులు,పాఠశాల సిబ్బంది,వార్డెన్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీముఖ లింగేశ్వర స్వామి చక్ర తీర్థ ఏర్పాట్లు పరిశీలించిన డిఐజి



జలుమూరు ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్ :

మూడు రోజులు పాటు జరగనున్న శ్రీముఖ లింగేశ్వర ఆలయం లోని స్వామివారి మహాశివరాత్రి ఉత్సవాలు, చక్ర తీర్థ స్నానాలు బందోబస్తు, భద్రతాపరమైన అంశాలపై డి ఐ జి గోపీనాథ్ జట్టి తో పాటు ఎస్పీ కూడా పరిశీలించినట్లు తెలిపారు. స్వామివారి దర్శనం, స్నానాలు ఆచరించే విధముగా అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. 950 మంది స్పెషల్ పార్టీ ఫోర్స్, రోప్ పార్టీ, లా అండ్ ఆర్డర్, అధికారులు, సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. పోలీస్, రెవెన్యూ, ఆలయ అధికారులు సమన్వయంతో ప్రత్యేక కార్యాచరణ రూపొందించమన్నారు. ఉత్సవ విగ్రహాలు చక్ర తీర్థ స్నానాలకు వెళ్లే మార్గము సుమారు రెండు కిలోమీటర్లు మేరకు ఇరువైపులా భారీకేడ్లు, పటిష్ట బందోబస్తు తో పాటు సీసీ, డ్రోన్ కెమెరాలు పర్యవేక్షణలో ప్రశాంతముగా ఉత్సవం జరిపేందుకు అన్ని విధాల ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కేవీ రమణ, డీఎస్పీలు డి ఆర్ వి ఎస్ ఎన్ మూర్తి, సిహెచ్ వివేకానంద, ఎమ్మార్వో జె రామారావు, నరసన్నపేట సిఐ శ్రీనివాసరావు, జలుమూరు ఎస్సై అశోక బాబు, రెవిన్యూ, ఆలయ అధికారులు పాల్గొన్నారు. స్థానిక సర్పంచ తమన్నా గారు సతీషు అధ్యక్షతన తను స్వయంగా తోపిడీ బండిపై మంచినీరు భక్తులకు అందజేశారు. ప్రధానంగా వైద్యమునకు సంబంధించి అచ్యుతాపురం పిహెచ్సి వైద్యాధికారులు పూజారి సుజాత, ప్రసన్న, సిబ్బంది, ఈవోపీఆర్డి ఉమామహేశ్వరరావు, విద్యుత్ శక్తి కి సంబంధించి జలుమూరు ఏఈ వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆన్లైన్లో ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల హాల్ టికెట్లు.

### - జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావు నాయుడు.

అనకాపల్లి, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్



ఈ ఏ డ ా ది మార్చి మూడో తేదీ నుండి జరుగనున్న ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం (ఓపెన్ స్కూల్) ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల హాల్ టికెట్లను విద్యార్థుల పరిధిలో ఉన్న సంబంధిత స్టడీ సెంటర్ల ( ఏ1 సెంటర్లు) నుంచి అభ్యాసకులు నేరుగా పొందవచ్చునని అనకాపల్లి జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావు నాయుడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యాసకుల సౌలభ్యాన్ని దృష్టిలో పెట్టుకొని విద్యార్థుల హాల్ టికెట్లను ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం వారి అధికారిక ఎ ా బ ా ు ్ ట ్ %ఔఔఔ.ఖజూశీజూవఅం ష్ట్రశీశ్రీ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% లో కూడా పొందుపరచడమైనదన్నారు. కావున అభ్యర్థులు సంబంధిత వెబ్సైట్ ద్వారా కూడా డౌన్లోడ్ చేసుకొనవచ్చునని తెలియజేశారు.

## బడి నుండి పొలం బడికి కార్యక్రమం నేటి తరానికి ఎంతో అవసరం.

### -ఆప్కాబ్ ఏ.జి.ఎం.జి. వి. ఎన్.రాజు.



గుమ్మలక్ష్మీ పురం, ఫిబ్రవరి 26, (మేజర్ న్యూస్).

బడి నుండి పొలం బడికి కార్యక్రమం నేటి తరానికి ఎంతో అవసరమని ఆప్కాబ్ ఏజీఎం జీవీఎన్ రాజు అన్నారు.జట్టు ట్రస్ట్ ద్వారా డాక్టర్ డి.పారి నాయుడు రూపొందించిన బడి నుండి పొలం బడికి కార్యక్రమాన్ని పరిశీలించేందుకు ఆయన బుధవారం గుమ్మలక్ష్మీపురం మండలం వచ్చారు. ఈ మేరకు మండలంలో మండ ప్రాథమిక పాఠశాలలో బడి నుండి పొలంబడికి కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేటి తరానికి బడి నుండి పొలంబడి కార్యక్రమం ఎంతో అవసరమని, ప్రస్తుతం వ్యవసాయం నిరాదరణకు గురికాబడుతున్నదని, ఇదే విధానం కొనసాగితే భవిష్యత్తులో విపత్కర పరిస్థితిని ఎదుర్కోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందని తెలిపారు. గమ్మలక్ష్మీపురం మండలం లోని మండ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అమలు జరుగుతున్న బడి నుండి పొలం బడికి కార్యక్రమం సందర్శించి విద్యార్థులు సాగుచేస్తున్న పంటలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. ప్రకృతివ్యవసాయం లో శత్రు కీటకాలు, మిత్ర కీటకాలు వాటిని గుర్తించడం, నివారణా చర్యలు చేపట్టడం వంటి అంశాలను, విద్యార్థుల అవగాహన స్థాయిని పరీక్షించారు. భావితరాల వారు వ్యవసాయం ఎందుకు చేయాలో, ముఖ్యంగా ప్రకృతి వ్యవసాయ ఆవశ్యకతను విద్యార్థుల ద్వారా తెలుసున్నారు. ఉపాధ్యాయుల సహకారంతో బడిలో పంటల సాగు చేసి తల్లి దండ్రులకు అవగాహన కల్పించి ప్రకృతి వ్యవసాయ విధానాలు పాటించేలా చేస్తున్నామని విద్యార్దులు తెలిపారు. విద్యార్థుల చురుకుతనం, వ్యవసాయం పట్ల చూపుతున్న మక్కువను చూసి వారిని అభినందించిన అసిస్టెంట్ జనరల్ మేనేజర్లు బృందం వారికి అభినందించి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో ఆఫ్కాబ్ జనరల్ మేనేజర్ కె. శ్రీవిద్య, సురేష్ బాబు, తులసి ధర్, జయశ్రీ ఇతర బృంద సభ్యులు మరియు బడి నుండి పొలం బడికి సిలబస్ కన్సల్టెంట్ తుంబలి శివాజీ, జట్టు కో ఆర్డినేటర్ వి.సన్యాసిరావు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## నర్సీపట్న ఎన్టీఆర్ స్టేడియంలో ఉరేసుకుని యువకుడి మృతి

నర్సీపట్నం, , ఫిబ్రవరి 26. మేజర్ న్యూస్ :



నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో గల చెట్టుకు ఓ యువకుడు ఉరివేసుకొని మృతి చెందిన సంఘటన కలకలం రేపింది. ఉదయం వాకింగ్ వచ్చిన వాకర్స్ చెట్టుకు వేలాడుతున్న మృతదేహాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో వెంటనే నర్సీపట్నం టౌన్ ఎస్సై జీ.ఉమామహేశ్వరరావు సంఘటన స్థలానికి చేరుకొని మృతుని వివరాలు సేకరించారు. మృతదేహం సమీపంలోని బ్యాగులో గల ఆధార్ కార్డు చూసి అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం నడింపాలెం గ్రామానికి చెందిన పనసల చంద్రశేఖర్గా గుర్తించారు. విషయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతదేహాన్ని నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## పట్టణంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఉత్సవ మూర్తి ఊరేగింపు.

### -వేడుకగా 31వ ఆరాధన, మహా శివరాత్రి మహోత్సవాలు.



**అనకాపల్లి, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్:**

పట్టణంలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 31వ ఆరాధన, మహా శివరాత్రి మహోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమైయ్యాయి. మహాశివరాత్రి సందర్భంగా శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామికి ప్రత్యేక పూజలు, అలంకరణలు చేశారు. ఆలయంలోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఉత్సవ విగ్రహాన్ని పట్టణ పురవీధుల గుండా ఊరేగింపుగా కామాక్షమ్మ ఆలయానికి చేరుకొని అనంతరం తిరిగి ఊరేగింపు బ్రహ్మంగారి గుడికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో కార్పెంటర్ సంఘం శాశ్వత గౌరవ అధ్యక్షులు కోసూరి మన్మథరావు, ఆలయ కమిటీ అధ్యక్షులు వార్షిక కోరుకొండ వెంకటరావు, ప్రధాన కార్యదర్శి సింహాద్రి కోటేశ్వరరావు, కోశాధికారి తుంపాల సతీష్, పట్టణ కామాక్షి కార్పెంటర్స్ సభ్యులు, పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## బడి నుండి పొలం బడికి కార్యక్రమం నేటి తరానికి ఎంతో అవసరం.

### -ఆప్కాబ్ ఏ.జి.ఎం.జి. వి. ఎన్.రాజు.



**గుమ్మలక్ష్మీ పురం, ఫిబ్రవరి 26, (మేజర్ న్యూస్).**

బడి నుండి పొలం బడికి కార్యక్రమం నేటి తరానికి ఎంతో అవసరమని ఆప్కాబ్ ఏజీఎం జీవీఎన్ రాజు అన్నారు.జట్టు ట్రస్ట్ ద్వారా డాక్టర్ డి.పారి నాయుడు రూపొందించిన బడి నుండి పొలం బడికి కార్యక్రమాన్ని పరిశీలించేందుకు ఆయన బుధవారం గుమ్మలక్ష్మీపురం మండలం వచ్చారు. ఈ మేరకు మండలంలో మండ ప్రాథమిక పాఠశాలలో బడి నుండి పొలంబడికి కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేటి తరానికి బడి నుండి పొలంబడి కార్యక్రమం ఎంతో అవసరమని, ప్రస్తుతం వ్యవసాయం నిరాదరణకు గురికాబడుతున్నదని, ఇదే విధానం కొనసాగితే భవిష్యత్తులో విపత్కర పరిస్థితిని ఎదుర్కోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందని తెలిపారు. గమ్మలక్ష్మీపురం మండలం లోని మండ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అమలు జరుగుతున్న బడి నుండి పొలం బడికి కార్యక్రమం సందర్శించి విద్యార్థులు సాగుచేస్తున్న పంటలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. ప్రకృతివ్యవసాయం లో శత్రు కీటకాలు, మిత్ర కీటకాలు వాటిని గుర్తించడం, నివారణా చర్యలు చేపట్టడం వంటి అంశాలను, విద్యార్థుల అవగాహన స్థాయిని పరీక్షించారు. భావితరాల వారు వ్యవసాయం ఎందుకు చేయాలో, ముఖ్యంగా ప్రకృతి వ్యవసాయ ఆవశ్యకతను విద్యార్థుల ద్వారా తెలుసున్నారు. ఉపాధ్యాయుల సహకారంతో బడిలో పంటల సాగు చేసి తల్లి దండ్రులకు అవగాహన కల్పించి ప్రకృతి వ్యవసాయ విధానాలు పాటించేలా చేస్తున్నామని విద్యార్దులు తెలిపారు. విద్యార్థుల చురుకుతనం, వ్యవసాయం పట్ల చూపుతున్న మక్కువను చూసి వారిని అభినందించిన అసిస్టెంట్ జనరల్ మేనేజర్లు బృందం వారికి అభినందించి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో ఆఫ్కాబ్ జనరల్ మేనేజర్ కె. శ్రీవిద్య, సురేష్ బాబు, తులసి ధర్, జయశ్రీ ఇతర బృంద సభ్యులు మరియు బడి నుండి పొలం బడికి సిలబస్ కన్సల్టెంట్ తుంబలి శివాజీ, జట్టు కో ఆర్డినేటర్ వి.సన్యాసిరావు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా వడ్డాది వెంకన్న కళ్యాణరాట

### -గోడ పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కే.ఎస్.ఎన్.ఎస్ రాజు





**బుచ్చయ్యపేట, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్:**

వడ్డాదిలో గిరిజాంబ గిరిపై కొలువైన స్వయంభూ శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి 152వ వార్షిక కల్యాణోత్సవాలకు సంబంధించి బుధవారం వ్యవస్థాపిక ధర్మకర్తలు దొండా కన్నబాబు, శ్రీరామ్ మూర్తి (శ్రీరామ్) కలిసి వేశారు. అర్చకులు అంగర శ్రీకాంతాచార్యులు శ్రీ వేద మంత్రోచ్చారణల నడుమ శాస్త్రోక్తంగా ఈ వేడుకను జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చోడవరం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి కళ్యాణరాట కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టమని అన్నారు. అలాగే ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలో కళ్యాణ మండపం నిర్మిస్తానని అన్నారు. గత ఎలక్షన్లలో తనకు ఎంతో మెజారిటీని ఇచ్చిన ఈ వడ్డాది గ్రామానికి రుణపడి ఉన్నానని ఆ రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందని అన్నారు. గ్రామ అభివృద్ధిలో తన మార్కుని వేసుకుంటానని అన్నారు. కళ్యాణ మహోత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొనాలని కోరారు. అలాగే మహోత్సవాలు కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపిక ధర్మకర్తలు కన్నబాబు, శ్రీరామత్తులు మాట్లాడుతూ స్వామి వారి 152వ కళ్యాణోత్సవాలు మార్చి 9వ తేదీ నుండి ప్రారంభమై 14వ తేదీన నాగవల్లి, 15వ తేదీ వరకు కళ్యాణ మహోత్సవాలు ఉంటాయని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ రాజు చేతుల మీదగా గోడ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో విశాఖ డైరీ డైరెక్టర్ గేదల సత్యనారాయణ, ఎంపీపీ డి.నాగేశ్వర దేవి, సీనియర్ నాయకులు దొండా సన్యాసిరావు, సత్యనారాయణ, దాడి గోవిందరావు, వడ్డాది తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొండా నరేష్, గిరిబాబు, అడపా నరసింహమూర్తి లో తో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సర్వ కామదాంబ బోగలింగేశ్వర ఆలయంలో మహా శివరాత్రి వేడుకలు.



**అనకాపల్లి, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్:**

మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా శ్రీ సర్వ కామదాంబ సమేత బోగలింగేశ్వర స్వామి వారి కోవెలలో ఉదయం 6 గంటల నుండి సాయంకాలం 6:00 వరకు ఓం నమశివాయ నామ సంకీర్తన కార్యక్రమం బుద్ధ రమణాజీ సతీమణి సరోజినీ దేవి, కుమారులు మురళి, సంతోష్, మానస సంస్కృతిలచే అర్ధ ఏకాహం, ఓం నమశివాయ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ సత్యనారాయణ కాంద్రేగుల, కమిటీ సభ్యులు నారాయణరావు, ఆలయ పురోహితులు చిన్ని స్వామి, సూర్యనారాయణ భీమేశ్వరరావు, చిన్న భీమేశ్వరరావు, వేణు, పండితులందరూ పాల్గొన్నారు. హరిబాబు ప్రారంభించిన ఈ కార్యక్రమంలో శ్రీ గౌరీ గీతా మహిళా మండలి అధ్యక్షులు ఆడారి లక్ష్మి, విజయ బొడ్డేడ, కుసుమ హరినాథ్ మహిళా మండల సభ్యులు, శ్రీ భక్తాంజనేయ మహిళా మండల సభ్యులు, ఉమెన్స్ కాలేజ్ వి గౌరిష్, మహిళా మండలి సభ్యులు శ్రీ సత్తమ్మ తల్లి మహిళా మండలి సభ్యులు, శ్రీ సంతోషిమాత మహిళా మండల సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు గణేషు, అధిక సంఖ్యలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు రామినాయుడు తో వి.సి సమీక్ష.



**పలాస,ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్.**

ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకు రామినాయుడుతో తెదేపా పలాస నియోజకవర్గ సమన్వయకర్త వై వెంకన్న చౌదరి సమీక్ష సమావేశం నిర్వహించారు.నేడు గురువారం జరగబోతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఎన్నికల పరిశీలకులు రామినాయుడు,నియోజకవర్గ నాయకులతో పలాస నియోజకవర్గ సమన్వయకర్త వెంకన్న చౌదరి పలాస శాసనసభ్యులు వారి కార్యాలయం లో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్నికల ఏర్పాట్లు,అవి సజావుగా సాగేందుకు తగు ఏర్పాట్లు, అలాగే పలు అంశాలపై చర్చించారు.ఈ సమావేశంలో ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు,తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీరికట్ల విఠల్ రావు,లొడగల కామేశ్వరరావు,సూరాడ మోహనరావు,కుత్తుమ.లక్ష్మణ్ కుమార్,అరసవల్లి ఉమామహేశ్వరరావు,యవ్వారి మోహనరావు,గురిటి సూర్యనారాయణ,చంద్రశేఖర్ త్యాడి,పైల చక్రధర్,టంకాల రవిశంకర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శివరాత్రి సంబరాలు.



**అనకాపల్లి, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్:**

మండలంలోని జీవీఎంసీ 84 వ వార్డు కొత్తూరు నర్సింగరావుపేట గ్రామంలో కొండమీద వెలసియున్న శివాలయంలో మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని బుధవారం ఉమామహేశ్వర స్వామి వారికి వేకువజాము నుంచి చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారికి పూజలు నిర్వహించారు. పూజలు అనంతరం తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం 12 గంటల నుండి గ్రామ ప్రజల సహకారంతో కమిటీ వారి ఆధ్వర్యంలో అన్న సమారాధన నిర్వహించారు. సాయంత్రం 6 గంటల నుండి సొంత గ్రామంలో ఉన్నటువంటి చిన్న పిల్లలు, పెద్దలతో కోలాటలు ప్రదర్శించారు. రాత్రి 9 గంటల నుండి చిన్నపిల్లలతో లోకల్ టేలెంట్ వారితో డాన్స్ బేబీ డాన్స్ అనే పోటీలు ప్రదర్శిస్తూ సీనియర్ డాన్సర్స్ జడ్జిల సమక్షంలో ఒకటి, రెండు, మూడు బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా ప్రజల సహకారంతో కమిటీ వారి ఆధ్వర్యంలో జరుగుతున్నాయని తెలియజేశారు.

## నర్సీపట్నం బలిఘట్టం ఉత్తరవాహినిలో మహా శివరాత్రి ప్రత్యేక పూజలు



**నర్సీపట్నం, ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్. :**

నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని బలిఘట్టం ఉత్తరవాహినీ నదీ తీరంలో బుధవారం సాయంత్రం మహా శివరాత్రి సందర్భంగా గంగాహారతి కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు , వారి సతీమణి చింతకాయల పద్మావతి , వారి తనయుడు చింతకాయల రాజేష్ , వారి సతీమణి దివ్యశ్రీ రాజేష్ గారు కుటుంబ సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.గంగాహారతి కార్యక్రమం వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ ఎంతో వైభవంగా కొనసాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి గంగా హారతిని వీక్షించారు. గంగా మాత పూజలతో ప్రారంభమైన ఈ కార్యక్రమం, పూజారుల వేదమంత్రాల నడుమ హారతులు సమర్పణతో ముగిసింది.భక్తులు హారతిని తిలకిస్తూ భక్తి పారవశ్యంతో సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా గంగానదీ పుష్కర గాథను పండితులు వివరించారు.

## కొయ్యూరు శ్రీశ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి ఆలయంలో పోటెత్తిన భక్తజనం.

### -కిటకిటలాడిన స్నాన ఘట్టాలు అన్న సమారాధన కార్యక్రమాలు





**కొయ్యూరు ఫిబ్రవరి 26మేజర్ న్యూస్:**

కొయ్యూరు మండల కేంద్రం లో వెలసిన శ్రీ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి తీర్థ మహోత్సవాలు మహాశివరాత్రి పర్వదినం స్వామివారి దర్శనార్థం పోటెత్తిన భక్తజనం ఉదయం నుంచి కిక్కిరిసిన భక్తజనంతో కితకిటలాడిన రోడ్లు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం అన్న సమారాధన కార్యక్రమాలు అత్యంత రద్దీగా కొనసాగిన దర్శనాలు, అభిషేకాలు, భక్తులు భక్తిశ్రద్ధలతో తమ తమ కోర్కెల కొంగుబంగారమైన స్వామి వారిని దర్శించుకున్నారు. శివాలయ వేద పండితులు సాయి శర్మ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు స్వామివారి దర్శనార్థం కృష్ణ దేవి పేట, చింతపల్లి, రాజుఒమ్మంగి, అడ్డతీగల సుదూర ప్రాంతాల నుండి స్వామి వారి దర్శనార్థం వచ్చిన భక్తుల తో ఆలయ ప్రాంగణమంతా కిక్కిరిసిన భక్తిగనంతో మహా వైభవంగా కొనసాగిన మహాశివరాత్రి పర్వదినం భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ ఏర్పాట్లు స్వామివారి దర్శనం తో తరించి పర్వశించిన భక్తజనం ??శంభో శంకర హర హర మహాదేవ వేదనామాలతో వైభవోపేతంగా ఆలయ ప్రాంగణం పోలీస్ సహకారంతో ట్రాఫిక్ నియంత్రణ మొట్టడం అశోక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ఏర్పాట్లు సమకూర్చిన ఆలయ కమిటీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన భక్తులు. మూడు రోజులపాటు కొనసాగనున్న మహాశివరాత్రి జాతర మహోత్సవాలు. అలాగే ఎం. మాకవరం, వలసంపేట శివాలయాలలో భక్తులు దర్శించుకున్నారు.

## ఎన్.హెచ్.ఆర్.సి సేవలు అభినందనీయం

### -కాశీబుగ్గ డిఎస్పి వి.వెంకట అప్పారావు.



**పలాస,ఫిబ్రవరి 26,మేజర్ న్యూస్.**

ఎన్.హెచ్.ఆర్.సి (నేషనల్ హ్యూమన్ రైయిట్స్ కమీషన్) అందిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కాశీబుగ్గ డి.ఎస్.పి వి.వెంకట అప్పారావు అన్నారు.ఎన్.హెచ్.ఆర్.సి ఆధ్వర్యంలో బుధవారం కాశీబుగ్గ పాత బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ శిభిరాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేంద్రగిరి యాత్ర ముగించుకొని వచ్చిన భక్తులకు ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని మానవ హక్కుల పరిరక్షణ సమితి ఏర్పాటు చేసిన మజ్జిగ శిబిరం భక్తులకు ఊరటనిచ్చిందని ఇది చాలా మంచి కార్యక్రమమని అన్నారు.రానున్న కాలంలో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేసి మంచి పేరు తెచ్చుకోవాలన్నారు.ఇటువంటి కార్యక్రమాలకు తాను ఎల్లవేళలా సహకారం అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్.హెచ్.ఆర్.సి పలాస నియోజకవర్గ అధ్యక్షులు డాక్టర్ చిన్నవాడు, వజ్రపుకొత్తూరు మండల ఎన్.హెచ్.ఆర్.సి అధ్యక్షులు చింతా సంతోష్ కుమార్ వర్మ, సభ్యులు బమ్మిడి లోకేష్,వి.వెంకటరావు, ఎం.రాజారావు,ఎం.జగన్నాయకులు,పంగ శివయ్య,కొంచాడ వెంకటేష్ ,వాలెంటీర్లు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా 14 మంది గాయాలు.

### - ట్రాఫిక్ నియమాలపై అవగాహన లేని వాహన చోదకులు. - పరిమితికి మించి ప్రయాణిస్తున్న వాహనాలు. - విద్యార్థులు తరలింపులో పాటించని కనీస ట్రాఫిక్ నియమాలు. - అనుకోని ప్రమాదాలు జరిగితే భారీ ప్రాణ నష్టం. - వాహన తనిఖీలు నిర్వహించాలని స్థానికుల విజ్ఞప్తి.



**నరసన్నపేట/ పోలాకి ఫిబ్రవరి 26,మేజర్ న్యూస్.**



అపరిమిత ప్రయాణికులతో రోడ్లపై విచ్చలవిడిగా పరిగెడుతున్న మూడు చక్రాల ఆటో అదుపు తప్పితే పెను ప్రమాదాలు జరగవచ్చు. పరిమితికి మించి విద్యార్థులను ప్రయాణికులను తరలిస్తున్నా ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం వల్ల పెను ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉంది. తాజాగా పోలాకి మండలం గంటపేట దగ్గర ఆటో బోల్తా దీనికి నిదర్శనం, ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి ఆటో పల్టీ కొట్టడంతో 14 మంది గాయపడ్డారు. గాయపడిన వారిని నరసన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శ్రీకాకుళం మండలం కారిపేట నుండి పోలాకి మండలం గొల్లలవలస శివాలయానికి దర్శనానికి వస్తున్న భక్తులతో నిండిన ఆటో ఎదురుగా వస్తున్న కారును తప్పించబోయి బోల్తా పడింది. శివయ్య దయ వల్ల మహాశివరాత్రి పర్వదినాన ఘోర ప్రమాదం నుండి బయటపడ్డ ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. అనుకోని సంఘటన జరిగి ప్రాణ నష్టం సంభవిస్తే బాధ్యులు ఎవరనేది స్థానికుల ప్రశ్న. ఇప్పటికైనా ట్రాఫిక్ నియమాలపై వాహన చోధకులకు అవగాహన కల్పించి, అపరిమిత ప్రయాణికులతో ప్రయాణం చేస్తున్న వాహనాలపై చర్యలు చేపట్టి, వాహన తనిఖీలు నిర్వహించి, అధిక వేగంతో ప్రయాణం చేస్తున్న వాహనాలను నియంత్రించాలని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా అధిక స్పీడ్ తో నడుపుతున్న వాహనదారులను గుర్తించి కౌన్సిలింగ్ ఇప్పించే బాధ్యత పోలీస్ శాఖ చేపట్టాలని, మైనర్ పిల్లలు నడుపుతున్న వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకొని తల్లిదండ్రులకు ఇప్పించాలని నరసన్నపేట పట్టణవాసులు, ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## భీమలింగేశ్వర స్వామికి వెండి నాగాభరణం



ఆమదాలవలస రూరల్, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్

ఆమదాలవలస మండలం బెలమాం గ్రామంలో ఉన్న శ్రీభీమలింగేశ్వర స్వామివారికి ఒక కిలో వెండి నాగాభరణాన్ని లొద్దలపేట గ్రామానికి చెందిన పూజారి చుక్కారావు, రాధమ్మ దంపతులు బహుకరించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం పండితులు కవికొండల విశ్వనాధం పూజలు నిర్వహించిన అనంతరం శివలింగానికి నాగాభరణాన్ని అలంకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన భక్తులు పాల్గొన్నారు.

## తెర్లాంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

తెర్లాం, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్



మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా బుధవారం తెర్లాం లో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమలింగేశ్వర ఆలయంలో భక్తుల తాకిడి పెరిగింది . రుద్రాభిషేకాలు పుష్పాభిషేకం శివపార్వతుల కళ్యాణ మహోత్సవం కుంకుమ పూజలు భక్తులు అతి భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పూజారి సత్యలింగం ప్రవచకులు బుదరాయవలస రామకృష్ణ మంత్రోచ్చారణ జరిపి భక్తులను రంజంప చేశారు . ఆలయ ధర్మకర్త కీర్తిశేషులు మరిపి సన్యాసినాయుడు దంపతుల జ్ఞాపకార్థం నిర్మితమైన సోమలింగేశ్వర ఆలయాన్ని అలంకరణ జరిపి భక్తులకు పూజ మార్గాన్ని చక్కగా ఏర్పాటు చేసి ఘనంగా పూజలు నిర్వహించారు. అలాగే అన్న సమారాధన కార్యక్రమాన్ని భక్తులు జిల్లెల్ల జగన్మోహన్రావు దంపతులు నిర్విఘ్నంగా కొనసాగించారు. గ్రామ ఉత్సవ కమిటీ ఆలయ కమిటీ పెద్దలు కార్యక్రమంలో భాగస్వాములై విజయవంతం చేశారు అదేవిధంగా మండలంలో గల పలు గ్రామాల్లో వెలసిన శివాలయాల్లో పూజలు నిర్వహించే శివరాత్రి వేడుకలు జయప్రదంగా నిర్వహించుకున్నారు.

## జీవీఎంసీ టీఎస్సార్‌లో శివయ్యకు ఘనంగా పంచామృతాభిషేకం, బిల్వర్చన

విశాఖపట్నం, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్



జీవీఎంసీ టీఎస్సార్ (టౌన్ సర్వీస్ రిజర్వాయర్ ) మోక్షగుండం విశ్వేశ్వరయ్య ప్రాగణంలో ఉన్న శివ మందిరంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పి.శివప్రసాదరాజు ఆధ్వర్యంలో ఉదయం 9 గంటల నుంచి పంచామృతాభిషేకం, బిల్వార్చన తదితర పూజా కార్యక్రమా లను నిర్వహించారు. జీవీఎంసీ మంచినీటి సరఫరా విభాగం అధికారులు, సిబ్బందితో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ తాగునీటి విభాగం పర్యవేక్షక ఇంజనీర్లు, కార్యనిర్వాహక ఇంజనీర్లు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు, సహాయక ఇంజనీర్లు, మంచినీటి సరఫరా సిబ్బంది తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



## ఘనంగా నీలమ్మ పేరంటాల ఉత్సవం

తెర్లాం ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్



మండలంలో గల పాముల వలస గ్రామంలో బుధవారం రాత్రి నీలమ్మ పేరంటాల ఉత్సవం ఘనంగా నిర్వహించారు. బడే సూర్య నారాయణ తమ్ముడు తిరుపతి నాయుడు కుటుంబాల వారు తమ ఇష్ట ఆరాధ్య పేరంటాలు నీలమ్మతల్లి పూజలు నిర్విఘ్నంగా కొనసాగించారు. ప్రతీ ఏటా మహా శివరాత్రి పర్వదినం రోజున ఈ వేడుక నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం. వారి కష్ట సుఖాలు లలో ఆ తల్లి దీవెనలు ఆశీర్వాదాలు ఇస్తున్న నేపథ్యంలో ఇలా ఆతల్లికి నీరాజనాలు పలికారు. కార్య క్రమంలో వారితో పాటు వారి బంధువులు స్నేహితులు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## క్లిక్ 2 అచీవ్ పార్ అడ్వాంటేజ్ను ప్రారంభించిన హెచ్‌డిఎఫ్‌సి

విశాఖపట్నం, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్



హెచ్ డి ఎఫ్ సి లైఫ్, భారతదేశంలోని ప్రముఖ జీవిత బీమా సంస్థలలో ఒకటి, తన తాజా ఉత్పత్తి హెచ్ డి ఎఫ్ సి లైఫ్ క్లిక్ 2 అచీవ్ పార్ అడ్వాంటేజను విడుదల చేసిందని మీడియా ప్రతినిధి తెలిపారు . ఈ పాల్గొనే ఉత్పత్తి ఒక వ్యక్తి యొక్క వివిధ జీవిత దశలకు సంబందించిన మైలురాళ్లను దృష్టిలో ఉంచుకుని రూపొందిం చబడిందని . ఇది పొదుపులను పెంచుతూ, ముందస్తు లిక్విడిటీ కోసం ఫ్లెక్సిబిలిటీని అందిస్తూ, భవిష్యత్తుకు ఆర్థిక భద్రత కల్పించడానికి సహాయపడుతుందన్నారు. ఈ ప్రణాళిక, స్వల్పకాలిక అవసరాలను తీర్చడంతో పాటు, దీర్ఘకాలిక ఆకాంక్షలకు మద్దతునిస్తుందన్నారు. ఉత్పత్తి ఆవిష్కరణ సందర్భంగా అనీష్ ఖన్నా, ప్రొడక్ట్స్ అండ్ సిగ్మెంట్స్ హెడ్, హెచ్ డి ఎఫ్ సి లైఫ్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి వయస్సు, జీవిత దశ, ప్రస్తుత ఆదాయం, భవిష్యత్ ప్రణాళికలను బట్టి నిర్దిష్ట అవసరాలకు సరిపోయేలా జీవిత బీమా ఉత్పత్తులను రూపొందించాల్సిన అవసరం ఉందని హెచ్ డి ఎఫ్ సి లైఫ్ వద్ద మేము నమ్ముతున్నామని ప్రతి వ్యక్తి తన ప్రియమైనవారికి ఆర్థికంగా సురక్షితమైన భవిష్యత్తు గురించి, ఇల్లు కొనడం, తమ పిల్లలను ఉన్నత విద్య కోసం ప్రతిష్టాత్మక సంస్థకు పంపడం వంటి లక్ష్యాలను సాదించాలని కలలు కంటారని . ఈ కలలకు ఫ్లెక్సిబిలిటీ, లిక్విడిటీ, ఆర్థిక భద్రతను అందించే సాదనంతో దీర్ఘకాలిక ప్రణాళిక అవసరమని హెచ్ డి ఎఫ్ సి లైఫ్ క్లిక్ 2 అచీవ్ పార్ అడ్వాంటేజ్ మెరుగైన భవిష్యత్తును సృష్టించడానికి, ఆర్థిక భద్రతా వలయంతో అనిశ్చితుల నుండి వారి కలలను రక్షించడానికి ప్రయత్నించే వ్యక్తులకు ఒక పరిష్కారాన్ని అందించడానికి రూపొందించబడిందన్నారు.

## వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా సంక్రాంతికి వస్తున్నాం..




విశాఖపట్నం, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్

ఈ ఏడాది సంక్రాంతి బ్లాక్బస్టర్గా నిలిచిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాని వరల్డ్ టెలివిజ్ ప్రీమియర్గా ప్రసారం చేసేందుకు జీ తెలుగు సిద్ధమైందని మీడియా ప్రతినిధి తెలిపారు. జీ తెలుగు 16 సీరియల్స్ పోటీపడే సూపర్ సీరియల్ ఛాంపియన్షిప్, మధ్యతరగతి కుటుంబ కథతో ప్రేక్షకులను ఆకట్టకునేలా రూపొందుతున్న లక్ష్మీ నివాసం సీరియల్ని ప్రారంభించనుందని, సంక్రాంతికి వస్తున్నాం మార్చి 1(శనివారం)న సాయంత్రం 6 గంటలకు, నటులు శ్రీకాంత్, రోజా, రాశి, డైరెక్టర్ అనిల్ రావిపూడి అతిథులు గా హాజరైన సూపర్ సీరియల్ ఛాంపియన్షిప్ గ్రాండ్ లాంచ్ మార్చి 2(ఆదివారం) సాయంత్రం 6 గంటలకు, ప్రేమ, బాధ్యత, బంధాలే ప్రధానంగా సాగే సరికొత్త సీరియల్ లక్ష్మీ నివాసం ప్రారంభం మార్చి 3(సోమవారం) రాత్రి 7 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానున్న దాన్నారు. విక్టరీ వెంకటేష్, ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి ప్రధాన పాత్రల్లో నటించిన సంక్రాంతికి వస్తున్నాం సినిమా జీ తెలుగు వేదికగా బుల్లితెర ప్రేక్షకుల ముందుకు రాబోతోందని కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకునే కథాంశంతో అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఈ సినిమా బాక్సాఫీస్ హిట్ గా నిలిచిందని ఈ శనివారం సాయంత్రం 6 గంటలకు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా ప్రసారం కానుందన్నారు. నాన్-ఫిక్షన్ షోలలో ఒకటైన సూపర్ సీరియల్ ఛాంపియన్షిప్ ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు ప్రారంభం కానుందని . ఈ లాంచ్ ఎపిసోడ్కి నటులు శ్రీకాంత్, రోజా, రాశి, డైరెక్టర్ అనిల్ రావిపూడి, సంక్రాంతికి వస్తున్నాం ఫేమ్ బుల్లిరాజు అతిథులుగా హాజరై మరింత వినోదాన్ని అందించనున్నారన్నారు యాంకర్ రవి, అషు రెడ్డి వ్యాఖ్యాతలుగా వ్యవహరించనున్న ఆదివారం సాయంత్రం 6 గంటలకు ప్రారంభమై ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు ప్రసారం అవుతుందన్నారు.

## టీచర్ ఎమ్మెల్సీ ఓటింగ్‌కు సర్వం సిద్ధం

లక్కవరపుకోట, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్



టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబందించి ఓటింగ్ కు సర్వం సిద్ధం చేసామని సెక్టార్ ఎన్నికల అధికారి రవికిరణ్ తెలిపారు. బుదవారం మండల కేంద్రమైన ఎల్. కోట హైస్కూల్ లో గల 73 పోలింగ్ బూత్ ను పరిశీలించారు ఎల్ కోట మండలములో 63 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 వరుకు పోలింగ్ సమయం కేటాయించినట్లు చెప్పారు. తహశీల్దార్ ప్రసాదరావుతో చర్చించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు.

## పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన అధికారులు



సీతంపేట, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్

ఉపాధ్యాయ ఎమ్మెల్సి ఎన్నికలకు సంబంధించి సీతంపేట ప్రభుత్వ బాలుర ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ ను మంగళవారం తహసీల్దార్ అప్పలరాజు, డి ఎస్ పి రాంబాబు, ఎస్ ఐ అమ్మన్న రావు పోలీస్ సిబ్బంది పరిశీంచారు. మౌలిక సదుపాయాలు ఉన్నాయా లేదా పరిశీలించారు.

## శైవ క్షేత్రాల్లో భక్తుల ప్రత్యేక పూజలు

### శివ నామస్మరణతో మార్మోగిన ఆలయాలు

అరకులోయ, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని వివిధ గ్రామాల్లో గల శైవ క్షేత్రాల్లో భక్తులు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేకువ జాము నుంచే భక్తులు తమ కుటుంబ సభ్యులతో కలిసి శివాలయాలకు చేరుకొని బారులు తీరారు.దీంతో శైవ క్షేత్రాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి.ఆలయాల కమిటీ సూచనల మేరకు వరుస క్రమంలో భక్తులందరూ మహాశివునికి భక్తి శ్రద్ధలతో కొలిచారు.పూజలు, పాల అభిషేకాలు, రుద్రాభిషేకాలు, హోమం తదితర కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహాశివరాత్రి వేడుకలకుగాను సర్వాంగ సుందరంగా ముస్తాబైన శైవ క్షేత్రాలకు సుదూర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి భోళా శంకరుడిని దర్శించుకున్నారు. మహాశివరాత్రి నేపథ్యంలో అరకులోయ, ఎండపల్లి వలస, డింగ్రీ పుట్టు,నందివలస గ్రామాల్లోని శివాలయాలు భక్తుల శివ నామస్మరణతో మారుమ్రోగాయి. మహాశివరాత్రి సందర్భంగా శైవ క్షేత్రాల ప్రాంగణాల్లో భారీ ఎత్తున అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. దీంతో ఆలయాలు భక్తుల మయంగా మారాయి.

## శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు

మెలియాపుట్టి. ఫిబ్రవరి 26. మేజర్‌న్యూస్





మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మెలియాపుట్టి మండల వ్యాప్తంగా శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మెలియాపుట్టి మండల కేంద్రంలో శ్రీ మల్లికార్జున స్వామి ఆలయాన్ని సుందరముగా అలంకరించారు. బుధవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా స్వామివారికి ఆలయ అర్చకులు సత్యనారాయణ స్వామి రతో ప్రత్యేక పూజలు చేశారు. వేకువజాము నుంచే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ఓం నమశివాయ నామస్మరణ జపించారు. పంచామృతాలు, అభిషేకాలు, పూజా కార్యక్రమాలు అర్చకులు తిరుస్వామి, గౌరవ్ స్వామి చేశారు. రాత్రి స్వామివారికి లింగాభరణం అర్చకులు సన్నారతో, తిరు స్వామి నిర్వహించారు. స్వామివారికి మంగళ హారతులు ఇచ్చి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## అక్రమంగా ఒడిస్సా నుంచి గంజాయి తరలిస్తున్న ముగ్గురు అరెస్టు

పాతపట్నం, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్



ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు బోర్డర్ పాతపట్నం ఆర్టీసీ కాంప్లెక్సలో అనుమాన స్పదంగా తిరుగుతున్న ముగ్గురు వ్యక్తులను పట్టుకొని వారి బ్యాగులు చెక్ చేయగా వారి వద్ద 20.85 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు సిఐ వి.రామరావు,ఎస్సై లావణ్య పట్టుకున్నారని టెక్కలి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ డి ఎస్ ఆర్ వి ఎస్ ఎన్ మూర్తి పాతపట్నం పోలీస్ స్టేషన్లో మీడియా సమావేశంలో తెలియచేసారు నిందితులు తమిళనాడు రాష్ట్రం తిరుచునాపల్లి జిల్లాకు చెందిన మోహన్ రాజు పెరుమాల్, శక్తివెల్ కృష్ణన్, గౌతమ్ సెంథిల్ కుమార్, అనే ముగ్గురు వ్యక్తులు వ్యసనాలకు బానిసలై విలాసాలకు సరిపడ్డ డబ్బులు లేనందు ఒడిస్సా నుండి గంజాయి తెచ్చి వారి ప్రాంతంలో అక్రమంగా డబ్బులు సంపాదించాలనుకుని ముగ్గురు కలిసి ఒడిస్సా రాష్ట్రంలో మునుగుడా వెళ్లి వికలాంగుని వద్ద 20. 85 కిలోల గంజాయిని కొనుగోలు చేసి పర్లాకిమిడి వచ్చి అక్కడ నుండి పాతపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ చేరుకున్నారు అక్కడ నుండి బస్సులో విశాఖపట్నం వెళ్లి విశాఖపట్నం నుండి ట్రైన్ లో చెన్నై వెళ్ళడానికి ప్రణాళిక వేసుకుని పాతపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద పాతపట్నం పోలీసులు వారికి పట్టుబడ్డారు వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ పంపిస్తున్నామని తెలిపారు. గంజాయి ముఠాను పట్టుకోవడంలో క్రియాశీలంగా వ్యవహరించిన సిఐ వి రామారావు పి ఎస్ బి వి ఆర్ రెడ్డి హెడ్ కానిస్టేబుల్ పోలీస్ కానిస్టేబుల్ తులసీలను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించినట్టు టెక్కలి డిఎస్పి డి ఎస్ ఆర్ వి ఎస్ ఎన్ మూర్తి మీడియాకు తెలియజేశారు.

## మహాశివరాత్రి సందడి..

### ఆలయాలకు పోటెత్తిన భక్తులు.. శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు ..అర్ధరాత్రి లింగోద్భవ పూజలు

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్



'కోరిన కోర్కెలు తీర్చే భోళాశంకరుడు భక్తుల పూజలతో ఇట్టే కరిగిపోతాడు. అందుకే ఆయన భక్త వశంకరుడు. విశ్వంలోని అణువణువునా నిండిన పరమాత్ముడు. శివుడి ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదంటారు. అందుకే సర్వంతర్యామి ఆ శివుడు. మహా రుద్రుణ్ని మహాద్భుతంగా స్మరించుకుంటూ కొలిచి మొక్కే పండుగే మహా శివరాత్రి' శివరాత్రి పండుగ పర్వదినాన మండలంలో నౌపడ,సంతబొమ్మాళి, కోటపాడు, బోరుభద్ర,ఆకాశ లక్కవరం, దండు గోపాలపురం, వల్లేవలస, మూలపేట, తదుపరి ప్రతీ గ్రామంలో బుదవారం భక్తులతో కిటకిటలాడుతున్నాయి. శివనామస్మరణతో మార్మోగిపోతున్నాయి. వేకువజాము నుండే భక్తులు అభిషేకాలకు స్వామివారి దర్శనం కోసం లైన్లు కట్టారు. భక్తులు అధిక సంఖ్యలో భక్తిశ్రద్ధలతో విశేష పూజలు రుద్రాభిషేకాలు, దీపోత్సవం, రుద్రహోమం దోష నివారణ పూజలు నిర్వహించారు. తీర ప్రాంత గ్రామాలలో భక్తులు సముద్ర స్నానాలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. నౌపడ రామలింగేశ్వర ఆలయంలో భక్తులు విశేష పూజలు ప్రత్యేక అభిషేకాలు విభూతి అభిషేకం ఘనంగా నిర్వహించి అర్ధరాత్రి లింగోద్భవ పూజలు చేశారు. నౌపడ గ్రామ దేవత పాలపోలమ్మ ఆలయం సన్నిధిలో సహస్ర దీపాలంకరణ నిర్వహించారు. మూలపేట ముక్తేశ్వరా లయంలో జీరు భీమారావు, కోట నారం నాయుడు, జీరు సుందరరావు ఆధ్వర్యంలో నవగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవగ్రహాలకు పూజలు నిర్వహిస్తే జన్మంతర దోషాలు నివారణమై శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లుతారని అక్కడ ప్రజలు నమ్మకం. భక్తులు అధిక సంఖ్యలో దీపాలు వెలిగించి అమ్మవారిని దర్శించుకున్నారు. సంతబొమ్మాళి ఉమా పాలేశ్వర స్వామి ఆలయంలో వేకువ నుండే చుట్టుపక్కల గ్రామాలనుంచి వేలాది మంది భక్తులు రావడంతో గుడి బయట వరకు క్యూ లైన్ లో నిలబడి శివునికి పూజలు చేశారు. అఖండ దీపారాధన మహాలింగోద్భవకార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కూర్మనాథపురం లో రామలింగేశ్వర స్వామి వారికి మహా రుద్రాభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. కాపుగోదాయివలస అర్ధనారీశ్వర లింగానికి భక్తులు విశేష పూజలు నిర్వహించారు. గత నాలుగు రోజుల నుండి ద్వాదశ జోర్లింగం, శివకోటి శివలింగ ప్రతిష్ట మహోత్సవం, శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. కోటి వత్తులతో ఏకదీపం దీపారాధన జరిపారు బోరుభద్ర వల్లేవలస, మద్రిపాడు, జగన్నాధపురం, కొల్లిపాడు దండుగోపాలపురం తదితర శివాలయాల్లో భక్తులు తమ భక్తి పారవశ్యాన్ని చాటుకున్నారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పలు శివాలయాల్లో ఆధ్వర్యంలో ఏకః భజనలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆకాశలక్కవరంలో స్వామివారికి విశేష పూజలతో పాటు అన్న సమారాధన భోజనాలు ఏర్పాటు చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ ప్రతినిధులు, పోలీసులు ఏర్పాటు చేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

### బొబ్బిలి రూరల్ సిఐ కె నారాయణ రావు, బాడంగి ఎస్ఐ జె తారకేశ్వరరావు

బాడంగి, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగే ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రం నెంబర్ 53 ను ఏర్పాటు చేయడం జరిగిందని దీనికోసం పోలింగ్ జరిగే పాఠశాలలో, చుట్టుపక్కల పోలీస్ భద్రత రీత్యా కట్టుదిట్టు పైన అన్ని ఏర్పాట్లు సక్రమంగా చేయడం జరిగిందని బొబ్బిలి రూరల్ సిఐ కే నారాయణరావు అన్నారు. ఈనెల 27వ తేదీన ఈ పోలింగ్ కేంద్రంలో 61 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకుంటారని ఆయన అన్నారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించడానికి కావలసిన పోలీసు భద్రత అంతా సిద్ధంగా ఉందని బాడంగి ఎస్సై జె తారకేశ్వరరావు అన్నారు దీనికోసం ఈనెల 26 మరియు 27వ తేదీల్లో 144 సెక్షన్ విధించడం జరిగిందని పోలింగ్ కేంద్రమునకు 200 మీటర్లు లోపు గుంపు గుంపులుగా ఉండకూడదని అన్నారు ముందుగా బొబ్బిలి రూరల్ సిఐ కె నారాయణ రావు బాడంగి పోలీసులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారుఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు 27వ తారీఖున జరుగనున్న నేపథ్యంలో ప్రజలకు భద్రతాపరమైన ముఖ్యమైన సమాచారం. పోలింగ్ జరిగే ప్రదేశంలో 144 సి.ఆర్.పి.,సి., 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉన్నట్లు దండోరా వెయ్యాలని పోలింగ్ అధికారి అనుమతి లేకుండా పోలింగ్ బూత్లోకి పోలీస్ సిబ్బంది ప్రవేసించరాదు అని పోలింగ్ బూత్ వద్ద ఎలాంటి గొడవ జరిగినా వెంటనే పై అధికారులకు తెలియజేయవలెను అని కానిస్టేబుల్స్, హెడ్ కానిస్టేబుల్స్ నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలి.తమకు కేటాయించిన ప్రాంతాలను వదిలి వెళ్ళరాదు అని స్ట్రైకింగ్ ఫోర్సుకు కేటాయించిన ప్రదేశంలో ఉండి వారి పరిధిలోని అన్ని బూతుల వద్ద ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రతలు తీసుకోవలెను. 100 మీటర్లు పరిదిలో మార్కు చేయించి, ఓటర్లు తప్ప మరి ఏ ఇతర వాహనములు అనుమతించరాదు. సిబ్బంది, పోలింగు బూతు లోపలికి పి ఓ గారు ఉత్తర్వులు మేరకు మాత్రమే వెళ్ళవలయునని అని ఆయన సూచించారు.

## వైభవంగా మహాశివరాత్రి భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

లక్కవరపుకోట, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్

మండలంలో మహాశివరాత్రి మహాశివరాత్రిని శివ భక్తులు భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు బుధవారం తెల్లవారు జామునుంచే శివభక్తులు ఆయా గ్రామలలోని శివాలయాలకు తరలి వెళ్లడం తో ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. 140 ఎల్ల కి ఒకసారి వచ్చే కుంభమేళా ఈ రోజుతో ముగియనుండడం తో ఈ మహాశివరాత్రి న మహా పవిత్రంగా భావించి దేశం మొత్తము శివ భక్తులు మహాశవుని అశీసులు కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు ఎల్ కోట మండల కేంద్రంలో గల శివాలయంలోపూజలు నిర్వహించగా వీరభద్రస్వామి ఆలయములో వేద పండితులు అక్కా జోస్యుల శ్రీ హరి శర్మ అదర్యములో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కళ్లేపల్లి పురాతన శివాలయంలో పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కోళ్ల దంపతులు

లక్కవరపుకోట, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్



మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఎస్.కోట శాసనసభ్యురాలు గ కోళ్ల లలిత కుమారి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాం ప్రసాద్ దంపతులు ఎల్.కోట మండల పరిధిలో గల కళ్లేపల్లి గ్రామంలో గల 600 సవంత్సరాల నాటి పురాతన పుణ్యక్షేత్రం అయిన శివాలయంను సందర్శించి మహా శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె నియోజక వర్గ ప్రజలకు శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో కలకాలం వాళ్ళ కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉండాలని భక్తులందరిపై శ్రీరామరక్ష, పరమేశ్వరుడు ఆశీస్సులు ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జీడ్పిటీసీ కరెడ్ల ఈశ్వరరావు మరియు కూటమి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంజి కామెట్ బ్లాక్ స్టార్మ్ ఎడిషన్ పరిచయం

విశాఖపట్నం, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్



జే ఎస్ డబ్ల్యూ వర్క్ ఎంజి మోటార్ ఇండియా, దేశపు ప్రముఖ ఎలక్ట్రిక్ కార తయారీదారు, కామెట్ ఈ వి పోర్ట్ ఫోలియోలో బ్లాక్ స్టార్మ్ ఎడిషన్ ను పరిచయం చేసిందని, భారతదేశపు స్ట్రీట్-స్మార్ట్ ఈవి స్టైల్, ఆకర్షణను మెరుగుపరిచిందని మీడియా ప్రతినిధి తెలిపారు. స్టైలిష్, టెక్ సేవీ సిటీ ప్రయాణికుడు ఇప్పుడు తమకు దగ్గరలో ఉన్న ఎంజి డీలర్ షిప్ ను సందర్శించవచ్చని, రూ.11,000కి కొత్త ఎంజి కామెట్ బ్లాక్ స్టార్మ్ ను బుక్ చేయవచ్చన్నారు. ద కామెట్ బ్లాక్ స్టార్మ్ తన 'స్టారీ బ్లాక్ 'ఎక్స్ టీరియర్స్ ద్వారా ఆధునికత, స్టైల్ ను ప్రదర్శిస్తుంద%అఱ%. ఇది కారు యొక్క పూర్తి రూపాన్ని మెరుగుపరుస్తుందని . కామెట్ ఈవి నేమ్ ప్లేట్ డార్క్ క్రోమ్ లో తీర్చిదిద్దబడిందని, ఇంటర్నెట్ ఇన్ సైడ్ చిహ్నం నలుపు రంగులో పూర్తి చేయబడి చూస్తున్న వారిని ఆకట్టుకుంటుందన్నారు. సంగీత ప్రియుల కోసం, కంపెనీ ఇప్పుడు ట్రాఫిక్ రద్దీతో కొంచెం ప్రశాంతత కలిగించడానికి కామెట్ బ్లాక్ స్టార్మ్‌లో 4 స్పీకర్స్ అమర్చిందని, దీనిపై రాకేష్ సేన్, సేల్స్ హెడ్, జె ఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా వ్యాఖ్యనిస్తూ "ఆధునిక కాలానికి చెందిన భారతదేశపు కారు బయ్యర్లు విలక్షణమైన ఎంపికలను తమ వ్యక్తిత్వాన్ని సూచించేవి కోరుకుంటున్నారని. తమను ప్రత్యేకంగా నిలిపి, తమ ఎంపికలను విలక్షణంగా ఉంచే స్పష్టమైన రంగుల ఆప్షన్స్‌తో ఆకర్షితులవుతున్నారని. స్టైల్,ఆధునికతలను అందచేయడం ద్వారా రోజువారీ ప్రయాణాన్ని మెరుగుపరచడాన్ని వాగ్దానం చేసిన కామెట్ బ్లాక్ స్టార్మ్ ను విడుదల చేయడానికి ఆనందిస్తున్నామన్నారు.

## వీరబద్ర స్వామి ఆలయములో రుద్రాభిషేకాలు

లక్కవరపుకోట, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్



ఎల్.కోట మండల కేంద్రంలో గల వీర భద్ర స్వామి ఆలయములో వేద పండితులు అక్కా జోస్యుల శ్రీ హరి శర్మ ఆధ్వర్యములో బుధవారం మహశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు సామూహిక రుద్రాభిషేఖాలు రుద్రహోమం నిర్వహించారు సాయంత్రం ప్రోదోష కాల అభిషేకం కోటి ఒత్తి దీపప్రజ్వలన ఉత్సవవిగ్రహాల తో గ్రామ ప్రదిక్షణ నిర్వహించారు రాత్రి కి సామూహిక అభిషేకం శివార్చన బిల్వార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ పూజలలో భక్తులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు ఈ సందర్భంగా మహా శివుని విశిష్టతలు పురాన కధల వివిధ యదార్ధ సంఘటనలను ఉదహరిస్తూ భక్తులకు తెలియజేసారు మహాశివుడు భక్తుల మొరలని ఆలకించేవాడు కోరిన వరాలను ప్రసాదించి కరుణిస్తాడని అందుకే బోళా శంకరుడు అని అంటారని శివతత్వం ప్రపంచమంతా నిండి ఉందన్నారు ఈ శివరాత్రి రోజున 140 ఎల్ల కి ఒకసారి వచ్చే కుంభమేళా ముగింపు కావడం తో మహాశివుని ఆశీస్సుల కోసం శివ భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో ఈ శివరాత్రి జరుపుకుంటారన్నారు శివ తత్వం అద్వితీయం అమోఘం అని ప్రతీ జీవిని రక్షించేధీ సిక్షించేది మహాశివుడే అని అందుకే శివాజ్ఞ లేనిదే చీమ అయినా కుట్టదు అని శాస్త్రాలు చెబుతున్నాయన్నారు మహా శివుని నమ్ముకున్న వారికీ రక్షగా అయన ఎల్లాపూడా నిలుస్తారన్నారు ఈ పూజా కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు

## వైభవంగా అవదూత స్వామి శివరాత్రి ఉత్సవాలు



పాలకొండ, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్

అవదూత సనారీశ్వరి స్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగాయి. స్థానిక స్వర్ణకారులు సంఘం, తెనాలి భక్తులు సమన్వయంతో సందడిగా సాగింది. వేకువ జాము నుంచి ప్రధాన అర్చకులు పాడి దుర్గాప్రసాద శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అర్ధరాత్రి లింగద్బోవన కార్యక్రమాలు జరిపారు. మధ్యాహ్నం అన్నప్రసాదాన్ని సుమారు 5వేలు మంది భక్తులు స్వీకరించారు. శివరాత్రి జగారంలో భాగంగా రాత్రి పూట సాంస్కృతి, వినోదభరితమైన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. చిన్నారులతో నృత్యం, డాన్సులను ఆదరహో అనిపించారు. ఈ సందర్బంగా వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు స్వామి వారిని దర్శించుకున్నారు.

## టీడీపీ కార్యాలయ నిర్మాణ పనులు ప్రారంభం

అరకులోయ, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:



అరకులోయ ఎస్టీ రిజర్వుడు నియోజకవర్గ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ (టిడిపి) కార్యాలయ భవన నిర్మాణానికి సంబంధించిన పనులు బుధవారం ప్రారంభమయ్యాయి. అరకులోయ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి,ఏపీ ఎస్ఆర్టిసి విజయనగరం రీజనల్ చైర్మన్ సివేరి దొన్నుదొర సూచనల మేరకు పెదలబుడు మేజరు పంచాయతీ సర్పంచ్ పెట్టెలి.దాసుబాబు భూమి పూజ నిర్వహించి పనులను లాంచనంగా ఆరంభించారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు మైదానం వద్ద గుర్తించిన స్థలంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయ భవన నిర్మాణానికి సర్పంచ్ శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ పెట్టెలి.దాసుబాబు మాట్లాడుతూ నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీని పటిష్ట పరచడంలో భాగంగా పార్టీ కార్యాలయం అవసరమని భావించి భవన నిర్మాణానికి పూనుకున్నామన్నారు.పార్టీ కార్యాలయ భవన నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి భవిష్యత్తులో అన్ని కార్యకలాపాలు ఈ కార్యాలయం నుంచే మొదలుపెడతామని ఆయన చెప్పారు. పెదలబుడు మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ చందు నిర్మల,వార్డ్ మెంబర్ త్రినాథ్, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు నాగరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.